# తెలుగుజ్యోతి

తెలుగు కళాసమితి ద్వారా వెలువడుచున్న సారస్వత పత్రిక

# TELUGU JYOTHI

*A Literary Magazine*

*from The Telugu Fine Arts Society, Inc.*



[redacted]

Non-Profit
Organization
Bulk Rate
U.S. Postage
PAID
[redacted]

September
1989

ADDRESS CORRECTION REQUESTED

# తెలుగుజ్యోతి

తెలుగుకళాసమితి ద్వారా వెలువడుచున్న సాహిత్యపత్రిక

సంపుటి: 6 సెప్టెంబరు 89 సంచిక: 9

**THE TELUGU FINE ARTS SOCIETY, INC.**
(A TAX EXEMPT AND NOT FOR PROFIT CORPORATION)
1650 Ohio Avenue, North Brunswick, NJ 08902
తెలుగుకళాసమితి

**Board of Trustees**
**1988 & 1989**

**President**
Mr. Rama K. Chalikonda
(201) 937-6991

**Vice President & Chairperson, Community Affairs**
Mr. Mahesh Saladi
(718) 458-6290

**Secretary**
Dr. V. Rajarao Bandaru
43 Church Lane
East Brunswick, NJ 08816
(201) 821-4268

**Treasurer**
Mr. Krishna Vemuri
(201) 249-8468

**Committee Chairpersons**

Annual Events
Ms. Madhavi Vemuri
(201) 251-4983

Membership Services
Ms. Prema Reddy
(201) 876-9138

Special Programs
Dr. M.D.N. Rao
(201) 627-8245

Philanthrophic Projects
Ms. Vijayalakshmi Chimmiri
(718) 445-6098

Youth Activities
Ms. Bharathi Kintala
(201) 580-0991

Editor, Telugu Jyothi
Dr. Kidambi Raghunath
1 Woodlake Drive
Piscataway, NJ 08854
(201) 463-0876

We acknowledge with thanks the Editors of Andhra Jyothi Telugu weekly and Wisdom magazines for allowing us to publish material from their magazines.

## మా మాట:

ఇన్ని సంవత్సరములు నెల మొదట్లో వెలువడుచున్న తెలుగుజ్యోతి కొన్ని అనివార్యకారణముల వల్ల ఈ నెల (సెప్టెంబరు 1989) 15వ తేదీన పంపుచున్నాము. సెప్టెంబరు మొదటి మూడు రోజులూ First Global Convention of People from Indian Origin లో మన సభ్యులు, నేను పాల్గొన్నాము. అందువల్ల ఆలస్యమయింది. ఇక మీదట ఇలా ఆలస్యం కాకూడదని అనుకొంటున్నాము.

ఈ నెలనుంచీ మనం ఆంధ్రజ్యోతి వారపత్రికలో నిర్వహిస్తున్న మినీ కథల పోటీలో బహుమతి పొందిన కథలను ప్రచురిస్తున్నాము. ప్రతి నెలా ఉగాది సందర్భంగా నిర్వహించే ఈ కథల పోటీ ఈ సారి ఉగాది తరువాత నిర్వహించబడ్డాయి. అందుకే ఆలస్యం. ఈ కథలను గురించి మీ అభిప్రాయాలు తెలుపండి.

సెప్టెంబరు 3, 1989న న్యూయార్కు హిందూ దేవాలయములో కుంభాభిషేక సందర్భంగా జరిగిన రసమంజరి కార్యక్రమం [illegible]. ఇందులో పాల్గొన్న కళాకారులకు తె.క.స. అభినందనలు తెలుపుచున్నది. మీ అభిప్రాయాలు తెలుపుతారు గా.

— కిదాంబి రఘునాథ్
సం॥ తెలుగుజ్యోతి

విష్ణుశర్మ వచనము:

—ా.

## విషయ సూచిక:

1. మా మాట ... 2
2. కన్ను కొట్టి చూడు ... కథ .. పట్టమన్నాటి కుటుంబరావు ... 3
3. దీపావళి శోభావళి ... 5
4. మిస్టరీ .. గేయం .. సత్రం మల్లేశ్వరరావు ... 5
5. ఆవేదన .. గేయం .. M. శారదాదేవి ... 5
6. కవిత .. గేయం .. నిఖిలేశ్వర్ ... 5
7. మంచి చిట్కాలు .. బంగారు సరోజిని ... 5
8. శూన్య భయంలో .. ఆర్. వి. చలపతి .. బహుమతి కథ ... 6,7
9. మొండితే .. కథ .. కే. సరోజ ... 8,9
10. 20 Questions .... KVRao ... 9
11. రాజులక్ష్మి Awards ... 11
12. గళ్ళ నుడికట్టు .. 18 .. బంగారు సరోజిని ... 13
13. ఈ నుమతృకే వరప్రసాదబాబు కార్టూలు ... 13
14. ఇందు ప్రియ - సీరియల్ .. పాటిబండ్ల విజయలక్ష్మి ... 15,16,17
15. శ్రీ వేంకటేశ్వరుని పశ్చిమదేశయాత్ర .. గేయం .. పి. వి. జో ... 19
16. తనదికానిది నీతి ... బహుమతి కథ ... రేణుక ... 22,23
17. నిజం .. కథ .. జె. పద్మనేప్రసాద్ ... 23,24
18. మార్పు జగతి తీర్పు .. గేయం .. జంధ్యాల సుమన్‌బాబు ... 24
19. చీకటి .. గేయం ... 'వెలా' ... 24
20. YOUR TAXES ... DAMA VENKAIAH ... 25
21. పాపం! సుబ్బర్తి ... కథ ... ఆర్. వి. రామమూర్తి ... 27
22. కొత్తకుంపట్లు .. గేయం .. ఉప్పల [illegible]రావు ... 27
23. సత్యం మారలేదు .. కథ .. గిడుగు రాజేశ్వరరావు ... 28,29
24. బడుగ ... కథ ... యర్రమిల్లి విజయలక్ష్మి ... 29
25. MATRIMONIAL ... 31
26. తెలుగు తెలివికో పరీక్ష .. బంగారు సరోజిని ... 31
27. Bhagavatha sapthaham ... 31
28. ప్రతిక ... ప్రసంగకథలు . ప్రయాగ రామకృష్ణ ... 33
29. కొత్తకల క్రొత్త బిగువు ... గేయం . టి. పి. వి. వెంకటరావు ... 35
30. Application Form ... 35
31. Answers to 20 Questions ... 37

EDITORIAL COMMITTEE: Dr. Kidambi Raghunath, Dr. Murty P. Bhavaraju, Mr. Rama K. Chalikonda, Dr. K.V.R. Chary, Mr. Venakaiah Dama, Dr. Rama K. Jonnada, Ms. Indira Kolli, Dr. K.V. Rao, Dr. M.D.N. Rao, Mr. Mahesh Saladi, Mr. Laxminarayana Tangirala.

Ad Donations: Cover Pages: $400, Full Page: $300, ½ Page: $175, ¼ Page: $100 per year. Year Starts in January. We will prorate the rates to December usually.

PLEASE PATRONIZE OUR ADVERTISERS......

The Articles published and the views expressed are those of the authors only and not necessarily reflect the opinions of either the editors or the Telugu Fine Arts Society.

కామేశానికి ఆడవాళ్ళని చూస్తే కన్నుకొట్టే అలవాటుంది. పెళ్ళయి కామేశంతో కాపరం చెయ్యటానికి వచ్చిన రాజేశ్వరికి వరస సుతరామూ నచ్చలేదు. "తప్పు కాదటండీ! వాళ్ళు చెప్పుచ్చుకోరూ?" అంటూ నచ్చ చెప్పటానికి ప్రయత్నించింది. "కనుపించిన కోమలాంగి కల్లా కనుకొట్టే తిట్టించుకోవటం నాకు మాత్రం ఇష్టమా డాలింగ్! నువ్వయినా వాళ్ళకి నచ్చి చెప్పు-కంట్లోని నరాల బలహీనత వల్ల మా వారికా జబ్బు వచ్చిందనీ, మీరేమీ తబ్బిబ్బుపడవద్దనీ—" అన్నాడు కామేశం భార్యని బాహువుల్లో బంధిస్తూ. భారతనారీ శిరోమణి గదా! భర్త వాక్యపాలన చేసి... తనకోసం వచ్చే ఇరుగుపొరుగు అమ్మలక్కలు... కన్నె పిల్లల తిట్ల బారం నుంచి కామేశాన్ని విముక్తుణ్ణి చేసింది! భార్యకి కృతజ్ఞతలు చెప్పాల్సిన రీతిలో చెప్పిన కామేశం ఇంక ముప్పు లేదనుకొని, ఇంటికి అనేక పనుల మీద భార్య కోసం వచ్చే అంగనామణులందరికీ రంగరంగ వైభవంగా చిత్రవిచిత్రమైన పోజుల్లో కళ్ళు చికిలించి కొట్టసాగాడు. వాళ్ళకు వళ్ళు మండిపోయినా, పాపం రాజేశ్వరికిచ్చిన మాట శాపంలా వుండిపోయి లోలోపలే తిట్టుకుంటూ.. నుదురు కొట్టుకుంటూ వెళ్ళిపోయేవాళ్ళు! నాలుగు రోజులయ్యేసరికి పతిదేవుల మితిలేని కామావేశాన్ని పసి కట్టేసింది రాజేశ్వరి. 'ఆడవాళ్ళు కనిపించేసరికి కొట్టే కన్ను మగవాళ్ళతో మాట్లాడేప్పుడు బాగానే వుంటుంది కెందుకని?' అని మెదడులో ఏదో మెరిసింది!

## కన్నుకొట్టి చూడు!

ఇంకో వారం రోజుల తరువాత మొదటిసారిగా భర్తకి కన్నుకొట్టింది రాజేశ్వరి. అదిరిపోయిన కామేశం "ఏమిటే ఇది?" అన్నాడు. "నిన్ననే లేడీ డాక్టరు దగ్గరకెళ్ళి చూపించుకొచ్చానండీ! మగ డాక్టరయితే నేను కన్ను కొట్టగానే... తను చెంగు పట్టుకుంటాడు గదా! మీ లాగే నాకు కూడా కంట్లోని నరాలు బలహీనమయి ఈ జబ్బు వచ్చిందని చెప్పింది. పోతే గమ్మత్తయిన విషయం ఇంకోటి చెప్పింది... ..."

"ఏమిటది?" నెత్తిన చేతులు పెట్టుకుంటూ అన్నాడు.

"మీరు ఆడవాళ్ళు కనిపిస్తే ఎలా కన్నుకొడతారో... అలాగే నేను కూడా మగవాళ్ళు కనిపిస్తేనే కన్ను కొడతానట!" దీనంగా ముఖం పెట్టింది రాజేశ్వరి.

శోష వచ్చినట్టు వెనక్కివాలిపోతున్న కామేశాన్ని గమనించి- "దీనికో విరుగుడు కూడా చెప్పిందండోయ్!" అంది. "తొరగా చెప్పి ఏడు" అన్నాడు కామేశం ఉత్కంఠ భరించలేక... ఉక్రోషం పట్టలేక.

"మీరు ఆడవాళ్ళకి కన్ను కొట్టటం మానేసిన మరుక్షణంలో నేను మగవాళ్ళకి కన్ను కొట్టటం మానేస్తానట! ఆపైన మీ ఇష్టం" అంది రాజేశ్వరి. ఆ క్షణం నుంచీ కామేశం ఆడవాళ్ళకి కన్నుకొట్టినట్లు దాఖలాలేవీ లేవు.

విజేత రాజేశ్వరి మాత్రం రాత్రిపూట మనస్ఫూర్తిగా సయ్యాటల్లో ఉయ్యాలలూగిస్తోంది కామేశాన్ని.

– వడ్లమన్నాటి కుటుంబరావు

---

"ఏమోయ్! మీ ఆవిడ చాలా పెద్ద కుటుంబంలోంచి వచ్చిందటగా?" అడిగాడు కుటుంబరావు.

"ఆ! ఆ! ఆ పెద్ద కుటుంబంతో సహా వచ్చింది. అదే నా బాధ" అన్నాడు కుచేలరావు.








An Open Invitation to

# INVESTORS

**Princeton Area, New Jersey**
**Laboratory/ Office/ Hi-Tech Building**

**Owned by the world's largest Healthcare Products Company**

**32,000 sq.ft. set on a 4 acre lot. Located in the heart of the Science and Technology area (Exit 8 of NJ Turnpike)**

**Because of the rush plans of the owner, we could contract**

**to buy the property at a bargain price of 1.7 M.**

**Anticipated Closing Date: October 1, 1989.**

For terms and benefits, please contact -

Yesu T. Das, Ph.D.
or Vijay T. Das
Innovative Scientific Services, Inc.
515 Blue Ridge Avenue
Piscataway, NJ 08854
(201) 699-1030 (Voice)
(201) 246-3930 (FAX)

# తెలుగు కళా సమితి

## దీపావళి శోభావళి

నవంబరు 4, 1989న గానీ నవంబరు 11, 1989. (వివరములకు అక్టోబరు, 1989 తెలుగు జ్యోతి చూడండి)

నాటిక, నృత్యములు, గానములు మొదలగు వాటి పాల్గొనదలచిన వారు శ్రీమతి మాధవి వేమూరి గారిని (201) 251-4983 కాని శ్రీ రామకృష్ణ చలికొండ (201) 937-6991 గారిని కానీ పిలవండి.

కార్యక్రమము FRANKLIN HIGH SCHOOL, SOMERSET, NJ లో జరుగును.

అందరూ పాల్గొనండి.

## THE TELUGU FINE ARTS SOCIETY

### *DEEPAVALI CELEBRATIONS*

On November 4, 1989 or November 11, 1989 at Franklin High School, Somerset, NJ.
**Please look into October, 1989 TELUGU JYOTHI FOR DETAILS**

A Playlet, Dances, Musical programs etc. Please call Ms. Madhavi Vemuri (201) 251-4983 or Mr. Ramakrishna Chalikonda, (201) 937-6991 for participation.

YOUR PARTICIPATION IS MOST WELCOME. PLEASE COME IN LARGE NUMBERS.

Please inform your friends and new neighbours about our programs and bring them to the Functions.

## మిస్టరీ

రాజధాని నగరాలలో
రాజభోగ విందులు
కరవు గూర్చి పేపర్లలో
కల్లబొల్లి కబుర్లు
తలపు లేని తలలు లేని
జడభారత నేతలు
తరతరాల పేదవాడి
తల్లి కడుపుకోతలు
ఉన్నవాడి ఉత్తేజం
లేనివాడి నిస్తేజం
ఇదే గదా హిస్టరీ
ఈ దేశపు మిస్టరీ !

—సత్రం మల్లేశ్వరరావు

## ఆవేదన

తీరికలేని
విశ్వ సంసారంలో
అరికట్టలేని
ఆశామోహాలలో
అలమటించే
అల్పజీవులను
అలశేషాద్రి పై
నిలిచి
అలవోకగా
తిలకించు
అలివేలుమంగపతీ
అలసట
తీర్చుము తండ్రీ

— M. శారదాదేవి
(విజిటర్)
ROSLYN, NY.

## సుభాషితాలు:

1. నీవ్వును జయించిన వాడు వీరుడు. నేనును జయించిన వాడు ధీరుడు ..... ----- (లా ఒట్సేజ్)
2. ఎదుటి వాని పైన బురద చల్లడానికి ప్రయత్నిస్తే అది వాని పైన పడుతుందో కాని, నీ చేతులకంటు కొనుట ఖాయం
3. విశ్వమంతా విభునిమందిరమవుతే వీధివాకిలి ఏదిచెప్పేలో? — కృష్ణశాస్త్రి

— సేకరణ: బంగారు సరోజిని.



### ఐరన్ హెల్త్

సుబ్బారావు : ఏవిట్రా- ఎవరతను- మీ బావ మరిదేనా? మరీ అంత నీరసంగా వున్నాడేం?

సన్యాసిరావు : ఒంట్లో ఐరన్ తగ్గిందంటున్నాడు డాక్టరు. ఆకుకూరలు బాగా తినమన్నాడు!

ఒక నెల తర్వాత___

సుబ్బారావు : అదేం పాపం- ఇంకా నీరసంగా వున్నాడు- మీవాడు ఆ ఆకుకూరలు గట్రా తినడం లేదా?

సన్యాసిరావు : ఆః తినకేం! వెధవ గేదెలా మేసే పొట్టు!! ఐరన్ ఎక్కువై తుప్పుపడుతున్నాడన్నాడు డాక్టరు!

తె. క. స
సభ్యత్వం స్వీకరించండి.
మీ స్నేహితులను చేర్పించండి

## మంచి చిట్కాలు

1. బంగాళాదుంప తొక్కలు ఉడకబెట్టిన నీటిలో వెండి పాత్రలు కడిగితే మెరుస్తాయట.
2. బంగారు నగలు మెరుగు తగ్గకుండా ఉండాలంటే సీమసుద్ద వేయాలి.
3. టీ డికాక్షన్ తీసుకున్నాక ఆటీ ఆకును మరల నీళ్ళు పోసి ఉడకబెట్టి ఆ రసంలో అద్దాలు, తలుపులు తుడిస్తే మెరుస్తాయట
4. ఉల్లిపాయలు తరుగుతే సాధారణంగా అందరికీ కళ్ళల్లో నీళ్ళు వస్తాయి. తరుగుటకు ముందు నీళ్ళల్లో వేసి వుంచితే కళ్ళ నీళ్ళు రావు.
5. కాకరకాయ చేదు పోవాలంటే బియ్యం కడిగిన నీటిలో గంట నానబెట్టాలి —

— బంగారు సరోజిని
EASTHILLS, NY

## కవిత

ఏదో మూలనుంచి విసురుగా
వచ్చిపడే పైసల తెల్లదనం
నలు పెక్కుతున్న తెల్లగుడ్డపై
మెరుస్తున్న లోకుల దయాగుణం,
ఇన్ని కోట్ల చేతుల నడుమ
ఆ నాలుగువేళ్ళ ప్రతిస్పందన
వినిపిస్తున్న మానవ సంగీతం!

—నిఖిలేశ్వర్

# తెలుగు కళాసమితి (న్యూజెర్సీ) చిన్నకథల పోటీలో

## చావుభయంలో

తిరుమల 'బస్టాండు'లో క్యూ లోంచి బయట పడేసరికి కాస్త వూపిరి వచ్చినట్టయింది రామానుజానికీ, అతని భార్య కామాక్షికీ.

"దేవుని దర్శనానికి క్యూలో వెళ్లేటప్పుడు కూడా ఇంత విసుగనిపించలేదు" అన్నాడు రామానుజం విరాగ్గా.

జనం ఎక్కువగానే వున్నారు. ఎలాగో తంటాలు పడి బస్సు ఎక్కారు. సీటు చూసుకొని కూర్చున్నారు.

"తెరుపతి చేరేటప్పటికి మనని విత్తూరు బస్సు రెడీగా వుంటుం దంటారా?" అడిగింది కామాక్షి.

"బస్సు గురించి బాధ లేదులే" అన్నాడు రామానుజం.

యథాలాపంగా వెనక్కు తిరిగి చూసిన కామాక్షి వులిక్కిపడింది. వెనుక సీట్లో జగన్నాథం భార్యతో సహా కూర్చుని వున్నాడు. కామాక్షి అటు చూడగానే చూపు మరల్చి కిటికీలోంచి బయటకు చూడసాగాడు.

"వెనుక ఎవరు కూర్చున్నారో చూడండి" మెల్లిగా అంది కామాక్షి భర్తతో.

రామానుజం తిరిగి చూశాడు.

భార్యాభర్తలిద్దరూ అలా ఒకరి తరువాత ఒకరు తిరిగి చూడడంతో జగన్నాథం భార్య వరలక్ష్మి భర్త చెవిలో ఏదో గుసగుసలాడింది. జగన్నాథం మొహం ఎర్రబడింది.

బస్సు బయలుదేరింది.

"సరేలే. ఆ వైపు చూడకు మరి" అన్నాడు రామానుజం యిటు తిరిగి కామాక్షితో.

"ఇందాక ఎక్కడా కనిపించలేదే వీళ్లు!" అంది కామాక్షి.

"వాళ్లు కనిపిస్తేనేం, కనిపించక పోతేనేం! మాట్లాడకు. ఊరుకో. వాళ్ల గురించి ఏదో పెద్దగా మాట్లాడుతున్నా మనుకోగలరు" అని పుస్తకం ఒకటి తీసి తిరగేయసాగాడు రామానుజం.

జగన్నాథం కామాక్షికి స్వయానా తోడబుట్టిన అన్న. అయితే చాలా రోజుల నుంచి వాళ్లకూ, వీళ్లకూ మాటలు లేవు. వ్యాపారంలో రామానుజానికీ, జగన్నాథానికీ మధ్య ఏర్పడ్డ స్పర్థలు చివరకు ఇద్దరి కుటుంబాలకూ మధ్య వున్న బాంధవ్యాన్ని త్రెంచేశాయి. నిజానికి రామానుజం గానీ, కామాక్షిగానీ ఎవరినీ ద్వేషించే వారు కారు. కానీ జగన్నాథం ఒక రకంగా కుళ్లుబోతు మనిషి. వరలక్ష్మి అతనికి తగిందే. వ్యాపారానికి, బంధుత్వానికి ముడిపెట్ట కూడదని రామానుజమే ఎప్పుడైనా పలుకరించబోయినా జగన్నాథం తల తిప్పుకొని పోయేవాడు. కనీసం చెల్లెలిపైన అభిమానం కూడా లేకపోయిందతనికి. ఒకటి రెండుసార్లు భంగపడ్డాక రామానుజం కూడా పలకరించడం మానేశాడు.

బస్సు సాగిపోతూ వుంది.

రామానుజం పుస్తకం మూసి కామాక్షి వైపు చూశాడు. ఆమె కిటికీ లోంచి బయటకు చూస్తోంది. అప్పటికి చీకటి కమ్ముకుంది. బస్సు హెడ్ లైట్ల వెలుతురులో మెలికలు తిరుగుతున్న రోడ్డు తళతళా మెరుస్తోంది. బస్సు వేగం కొద్దిగా పెరిగింది.

ఉన్నట్టుండి బస్సులో ఏదో కలకలం. డ్రైవర్ సీటు ప్రక్క సీట్లో కూర్చున్న తను మరో మనిషితో ఏదో చెబుతున్నాడు.

ఏమయిందంటే, ఏమైందని అందరూ అడుగుతున్నారు.

"బ్రేకులు పడడం లేదట" అన్నాడు ఒకాయన.

ప్రయాణీకుల మొహాల్లో కంగారు కనిపించింది. డ్రైవరు కూడా కంగారుగానే వున్నాడు.

"ఎలా ఇప్పుడు మరి?"

"గేరు మీద వెళ్తున్నాడు. ఫరవా లేదులే. డ్రైవర్ కాస్త ఘటికుడే."

"అయినా ప్రమాదమే కదా!"

"వేరే దారేం వుంది!"

ఎవరికి తోచినట్టు వారు మాట్లాడుతున్నారు.

"భయంగా వుందండీ!" అంది కామాక్షి.

"మరేం ఫరవాలేదులే. కంగారు పడకు" అని ధైర్యం చెప్పాడు రామానుజం.

ఫస్టు గేరు మీదే వెళ్తోంది బస్సు. అయినా రోడ్డు మెలికలలో బస్సు తిరుగుతున్నప్పుడు ప్రతిసారీ 'ఏడు కొండలవాడా! వేంకట రమణా! గోవిందా!' అని అరుస్తున్నారు ప్రయాణికులు.

అక్కడికీ నయం. రెండో ఘాటు రోడ్డు బాగానే వుంది కాబట్టి కొండ పైకి వెళ్లే బస్సులు ఆ దారిని వెళ్తున్నాయి కాబట్టీ ఎదురుగా వచ్చే బండ్లు లేవు. గుడ్డిలో మెల్ల!

"పైకి వెళ్లేటప్పుడైతే కొంచెం ఫరవాలేదు. క్రిందికి దిగుతున్నప్పుడు బ్రేకులు లేని బండితో చాలా ప్రమాదమే" అంటున్నారెవరో.

మొన్న ఒక కారు యిలాగే ఏదో వెడ ల్పులో పడిపోయిందట. ఆరు మంది చనిపోయారు.

డ్రైవర్ అసహనంగా వురిమి చూశాడు వెనక్కు.

"అయ్యో! డ్రైవర్‌సార్! మీరు వెనక్కు తిరక్కండి" అని డ్రైవరును బతిమాలుకుని "అందరూ కాస్త నోరు మూయ్యండి" అని అందరినీ కసిరాడు ఒక నడి వయస్కుడు.

భుజం మీద వెనుక నుంచి ఎవరిదో చెయ్యి పడడంతో తిరిగి చూశాడు రామానుజం.

జగన్నాథం పెదవులు వణుకు తున్నాయి.

"బావా! ఇంట్లో అమ్మాయిని ఒక్కదాన్నీ వదలి వచ్చాము. ఒకవేళ మాకేదైనా జరిగితే... ..." జగన్నాథం పూర్తిచేయ లేకపోయాడు.

రామానుజం జాలిగా చూశాడు.

"ప్రమాదమంటూ జరిగితే మేము మాత్రం ఎలా తప్పించుకుంటాం?" అన్నాడు చిన్నగా నవ్వి.

"ఏమో. చెప్పలేం. భగవంతుని దయ ఎవరిపై ఎలా వుంటుందో! మీరు క్షేమంగా బయటపడగలిగితే అమ్మాయికి మీరే దిక్కు. నా మీద కోపం వుంచుకోకండి" జగన్నాథానికి అంత చలిలోనూ చెమటలు పోస్తున్నాయి.

"నేరకపోయి పెట్టుకున్నాం ఈ ప్రయాణం" ఏడుపు గొంతుకతో అంది వరలక్ష్మి.

"ఛీ. అలా అనకు. అపచారం" అని చెంపలు వేసుకున్నాడు జగన్నాథం.

తను వూరుకుంటే వాళ్లు ఇంకా బెంబేలు పడతారనిపించింది రామానుజానికి.

"బావా! మీరన్నట్టు మేము మాత్రం బతికి బయట పడగలిగితే నా కోడలి బాధ్యత నాది కాదా! అయితే జరిగేది అది కాదు. అందరం క్షేమంగానే యిల్లు చేరతాం. డ్రైవర్లకు ఇదంతా సహజం" అన్నాడు.

'ఒకవేళ తనకేదైనా జరిగి జగన్నాథం తప్పించుకుంటే?'

నవ్వుకున్నాడు రామానుజం.

"అదిగో! అలిపిరి గేటు కనిపిస్తోంది" అని అరిచారెవరో.

కొంత వరకూ సర్దుకున్నారు

## రచయిత స్వపరిచయం



స్వస్థలం చిత్తూరు. ఆరేండ్లుగా వుంటున్నది తమిళనాడులోని తిరుత్తణిలో.

ఏదో ఒకటి రాస్తూ వుండమని అమ్మ, శ్రీమతి అస్తమానం పోరుతుంటే, రాయనివ్వకుండా అల్లరి చేసే అయిదేళ్ల పాప గాయత్రి! ఈ రెండు పక్షాల మధ్య ఓపిగ్గా కూర్చుని రాయడం అరుదు. విద్యార్థి దశలో రాసినవి కాక ఈ మధ్య 'ఆంధ్రప్రభ' సచిత్ర వారపత్రికలో కథలూ, గేయాలు ప్రచురితాలు.

'ఆంధ్రజ్యోతి' సచిత్ర వార పత్రిక సంపాదకవర్గానికీ, 'న్యూజెర్సీ తెలుగు కళా సమితి' వారికీ కృతజ్ఞతలు. — ఆర్.వి. చలపతి

# మొదటి బహుమతి రు. 500/-గెలుచుకున్న రచన

ప్రయాణీకు లందరూ.

రామానుజం వెనక్కి తిరిగి చూశాడు.

జగన్నాథం, వరలక్ష్మి కళ్ళు మూసుకుని కూర్చున్నారు. భగవంతుని ప్రార్థిస్తున్నారు కాబోలు!

మెల్లిగా ఆగింది బస్సు అలిపిరి గేటు దగ్గర.

"ఇక్కడ అందరూ దిగండి. వెనుక వస్తున్న బస్సులో బస్టాండు దాకా వెళ్ళరు గాని"అన్నాడు డ్రైవరు.

వెనకే వచ్చి ఆగింది మరో బస్సు. డ్రైవర్ వెళ్ళి ఆ బస్సు డ్రైవరుతో మాట్లాడుతున్నాడు. అందరూ హడావుడిగా బస్సు దిగుతున్నారు.

రామానుజం, కామాక్షి కూడా దిగారు. తమ వెనుక దిగుతారనుకున్న జగన్నాథం దంపతుల కోసం చూస్తున్నాడు రామానుజం.

"వాళ్ళు మనకంటే ముందు దిగి ఆ బస్సు ఎక్కేశారు" అంది కామాక్షి.

## — ఆర్. వి. చలపతి



రెండో బస్సులో సీట్లు ఖాళీ లేవు. అందరూ నిలబడ్డారు బస్టాండు చేరేదాకా.

బస్సు దిగి జగన్నాథం కోసం మళ్ళీ, ఎదురు చూశాడు రామానుజం.

"మాటి మాటికీ అలా వాళ్ళ కోసం చూస్తారేమిటి! వాళ్ళు అప్పుడే దిగి వెళ్ళిపోయారు. అక్కడకు వెళ్తున్నారు చూడండి. ఆపద వస్తుందనుకున్నప్పుడు సిగ్గు విడిచి మాట్లాడారే! ఇప్పుడు కనీసం చెప్పనైనా చెప్పకుండా ఎలా వెళ్ళిపోతున్నారో!" అంది కామాక్షి.

"పాపం అప్పుడు కూతురు అనాథ అవుతుందేమోనని భయపడ్డాడు. మీ అన్నయ్యా ఒక మనిషే కదా!" అన్నాడు రామానుజం.

"ఏం మనిషో! అంతా స్వార్థం!" కామాక్షి కసిగా అంది.

"నేను అన్నదీ అదే. నువ్వు మరో పేరుతో అంటున్నావు" అన్నాడు రామానుజం నవ్వుతూ.

ప్రతి సంవత్సరమూ ఆంధ్రజ్యోతి సచిత్ర వారపత్రిక వారి సహకారంతో తెలుగు కళాసమితి నిర్వహిస్తున్న ఈ మినీ కథల పోటీలు ఈ సంవత్సరం ఉగాది సందర్భముగా కాక, ఆ తరువాత నిర్వహింపబడినాయి. అందుకే ఈ ఫలితాలు ఆలస్యంగా ప్రచురిస్తున్నాము. ఈ కథల పోటీ నిర్వహణలో పలువురు మన సంఘ సభ్యులు ఎవరూ కోరకనే సహాయపడ్డారు. శ్రీలు. డా. వై.వి.రావు, డా. పోలవరపు రఘువరరావు, డా. మాచిరాజు బాలకృష్ణ, డా. శ్రీశైలం, డా. జొన్నలగడ్డ రామకృష్ణ, డా. కొప్పిశెట్టి గోపాలకృష్ణ, శ్రీమతి [illegible] వెంకయ్య, శ్రీ [illegible] గార్లు. ఇంతే సహాయపడిన [illegible] ప్రత్యేకముగా ప్రకటించబడుతాయి. తెలుగు జ్యోతి, తెలుగు కళాసమితి తరఫున వీరందరికీ కృతజ్ఞతలు. మీరందరూ కూడా సహాయపడితే మరిన్ని పోటీలను నిర్వహించగలం. —— కిరణ్.

# మోడల్...

కే. సరోజ
TORONTO, CANADA.

"మీ పేరు?" సూటిగా చూస్తూ అడిగాడు శ్రీహర్ష.
"సంయుక్త". నెమ్మదిగా నవ్వుతూ అన్నది సంయుక్త.
"అయితే, మన యిద్దరి పేర్లూ చారిత్రాత్మకమైనవే" నవ్వాడు హర్ష.
ఏమనాలో తెలియక జవాబు చెప్పలేదు సంయుక్త.
"హర్షా! ఏమైనా ప్రశ్నలడుగుతావా ఈ అమ్మాయిని!" అన్నది హర్ష తల్లి మనోరమ.
అప్పటికే ఓ కాగితం పట్టుకుని సంయుక్తకు దగ్గరగా వస్తున్నాడు హర్ష.
"ఏమిటండీ! ఒక్క సారి కూడా పిల్లను చూడకుండానే ప్రేమలేఖ వ్రాసి, పెళ్ళి చూపుల్లో యిస్తున్నాడన్నమాట! ఏమైనా రోజులు మారాయి. తమకాలంలో తమకివన్నీ ఏం తెల్సేదు గనకా!" అనుకున్నారు సంయుక్త తల్లి విమలమ్మ, తండ్రి కృష్ణారావు.
"మా వాడెంత తెలివైనవాడో!" గర్వంగా కళ్ళు త్రిప్పింది మనోరమ.
ఆతృతగా ఆ కాగితం మడత విప్పింది సంయుక్త.
చదవడం ముగించిన సంయుక్త కళ్ళు కోపంతో ఎర్రమందారాలయినాయి. "చూడండి, మిస్టర్ హర్షా! మీ పద్ధతి హర్షించదగ్గది కాదు. పరీక్షలకు వెళ్ళేవాళ్ళు కాపీ కొట్టకూడదు. మధ్యలో హాలు వదిలి వెళ్ళకూడదు. వెళ్ళే తిరిగి రాకూడదు. అంటూ నిబంధనలు పెట్టినట్లు మీరీ విధంగా నిబంధనపత్రం యివ్వడంలో మీ ఉద్దేశ్యం ఏమిటి?" ఆడపిల్లలనుకుంటే ఆట బొమ్మలనుకుంటున్నారా? మైనపుముద్దనుకుంటున్నారా?"
ఆమె స్వరం తీవ్రంగా వుంది.
"ఇదో క్రొత్త పద్ధతి" అందమైన పలువరుస మరింత అందంగా కనబడేంతగా నవ్వాడు హర్ష.
"ఏడ్చినట్లే వుంది మీ ప్రయోగం."
"ఏమిటమ్మాయ్? ఆ నోటి తొందర?" అన్నారు కృష్ణారావుగారు కంగారుగా.
"మీరూరుకోండి నాన్నా? అసలు నోటి తొందరో! ఇంకేమన్నానా? ఈ షరతులన్నీ వినండి." అంటూ గట్టిగా చదవసాగింది సంయుక్త.
"నెంబర్ వన్.. భార్య రూపవతీ, అనుకూలవతీ అయ్యుండాలి.
నెంబర్ టూ.. చదువుకుని ఉండాలి కానీ, ఉద్యోగం చేయకూడదు.
నెంబర్ త్రీ: ఒకవేళ ఉద్యోగం చేస్తూవుంటే సంబంధం కుదిరిన వెంటనే మానేయాలి.
నెంబర్ ఫోర్: నేను ఎప్పుడు వెళ్ళినా, ఎక్కడకు వెళ్ళినా ఇంటికి ఎప్పుడు వచ్చినా ఎలాంటి ప్రశ్నలూ వేయకూడదు.
నెంబర్ ఫైవ్! ఒక్కొక్కసారి నేను వారం రోజులు కూడా యింటికి రాను. ఎందుకూ అని అడగకూడదు.
నెంబర్ సిక్స్! నేను అర్ధరాత్రి, అపరాత్రి వచ్చినా నిశిరాత్రి వచ్చినా.. చిరునవ్వు చెదరనీయకుండా నన్ను రిసీవ్ చేసుకోవాలి. అంతేకాదు. రూపాయంత ఎర్రని కుంకుమ బొట్టుతో, చేనేత చీరలలో అచ్చంగా లక్ష్మీదేవిలా వుండాలి.
నెంబర్ సెవెన్: నేను చెప్పినట్లు వినాలి. నా కుటుంబ సభ్యులందరికీ సహాయం చేయాలి.
నెంబర్ ఎయిట్: విసుక్కోకుండా యింటెడు చాకిరీ చేయాలి.
నెంబర్ నైన్: ఆడపిల్లలు నన్ను చూసి యిష్టపడుతారు కనుక అసూయ పడకూడదు.
నెంబర్ టెన్: కట్నం అవసరం లేదు కానీ,.. సిటీలో మామగారు మంచి యిల్లు కొనిపెట్టాలి.
ఈ పై నిబంధనలకు సమ్మతించిన అమ్మాయిని తప్పక నా జీవిత భాగస్వామినిగా స్వీకరిస్తాను"
"పోనీలే అమ్మా! ఒప్పుకో! పెళ్ళైతే అన్నీ అవే సర్దుకుపోతాయి. ఆ అబ్బాయి అడిగిందాంట్లో తప్పేం వుంది. ఎటొచ్చీ అలా కాగితం మీద వ్రాయటం అంత బాగా లేదనుకో. ఇంక యిల్లంటావా? కట్నం వద్దంటున్నారు గనుక ఆలోచిద్దాం. ఏనా ఇంక నేను సంబంధాలు వెదకలేనమ్మా!" అన్నారు కృష్ణారావుగారు.
ఒప్పుకోమన్నట్లు కళ్ళతోనే ప్రాధేయపడింది విమలమ్మ.
"నాన్నా! అమ్మా!! ఇరవైమూడేళ్ళదాన్ని. ఏది మంచో, ఏది చెడో తెలిసినదాన్ని. మీకంత కష్టంగా వుంటే నెలకు పదకొండు వందలు సంపాదిస్తున్న నేను వంటరిగా వుండలేకపోను. అక్కయ్యల పెళ్ళిళ్ళు చేసేసి మీరు అలసిపోయి వుండవచ్చు. కానీ నా జీవితం నాది. దాన్ని నాయిష్టం వచ్చినట్లు తీర్చిదిద్దుకునే స్వాతంత్ర్యము వుంది నాకు." అని హర్ష వైపు తిరిగి
"చూడండి శ్రీహర్షా! మీ నిబంధనావళి దివ్యంగా వుంది. పాపం శ్రమపడి తయారు చేసినట్లున్నారు." ఎగతాళిగా నవ్వింది.
"అన్నట్లు మరో విషయం మరచిపోయానండోయ్.. నాలాంటి అందమైనవాడు "మోడల్" కావటంవల్లే గ్యాలియర్ సూటింగ్ వాళ్ళకు లాభాలు వస్తున్నాయి.." నవ్వాడు హర్ష
"అందం వుంది గనుకనే మోడల్ అయ్యారు. ఆ విషయం కాదన్నానా?" నవ్వింది సంయుక్త
"ఇంతకీ మీ అభిప్రాయం.....?"
"నా దగ్గర మీలాగే టైపు చేసి ప్రింటు చేసిన ప్రశ్నపత్రాలు, నిబంధన పత్రాలూ లేవు. కానీ, నేనూ కొన్ని షరతులు పెడతాను. శ్రద్ధగా వినండి.
వన్: నేను కాలేజీ బ్యూటీని. అందంలో మీకేమాత్రం తీసిపోను. కనుక నేను చెప్పినట్లు మీరు వినాలి.
టూ: ఎటువంటి పరిస్థితుల్లోనూ ఉద్యోగం మానెయ్యను.
త్రీ: నేనసలు బొట్టే పెట్టుకోను. నేత చీరలంతకంటే కట్టుకోను.
ఫోర్: పెళ్ళైన మరునాడే వేరింటి కాపురం పెట్టాలి.
ఫైవ్: నేను మీకంటే ఎక్కువ చదువుకున్నాను. కనుక నా యిష్టం వచ్చినప్పుడు యింటికొస్తాను. నన్ను అనుమానించినా, అవమానించినా ఏమాత్రం సహించను. వెంటనే విడాకులకు దరఖాస్తు పెడతాను.
సిక్స్: నన్ను ఏపనీ చెయ్యమనీ, మీరు కానీ, మీకు సంబంధించినవాళ్ళు కానీ శాసించకూడదు. కనీసం చెప్పకూడదు. మీరీ నిబంధనలకు సమ్మతిస్తే పెళ్ళి ఖాయం" అంది
"సంయుక్తా! ఏమిటా వాగుడు! చిన్నా పెద్దా లేకుండా."
అన్నాడు తండ్రి.
"ఇక్కడెవరండీ పెద్దమనుష్యులు. ఇలాంటి అర్థం, పర్థం లేని షరతులు పెట్టిన ఈ చిన్నబుద్ధులున్న మనిషా? లేక అలాంటి వాడికి పెళ్ళిద్దామంటున్నవారా?" వ్యంగ్యంగా అంది.
"చూడండి మిస్టర్! మీ ఫోటో చూసి అందంగా వున్నారని చూడటానికి ఒప్పుకున్నాను. కానీ, అందం ఒకటే కాదుకదా మనిషికి కావలసినది. మీ మోడలింగ్ ఏదో పెద్ద ఉద్యోగమని మురిసిపోతూంటే.. అది నిజంగా తెలివితక్కువతనమే. ఒకవేళ హఠాత్ పరిణామాలు ఏర్పడి మీ మోడలింగ్ కు పనికి రాకపోతే... [illegible] ...... కనీసం గుమాస్తా ఉద్యోగం కూడా రాదుగా మీరు చదువుకున్న చదువుకు. ఒకవేళ నేనే మోడల్నై మీ నిబంధనావళి మీకిస్తే ఒప్పుకుంటారా? అర్ధరాత్రి వర్షంలో యింటికి వచ్చిన భార్యను నవ్వుముఖంతో ఆహ్వానిస్తారా? స్థిరంగా పలికింది సంయుక్త.

## TELUGU JYOTHI'S 20 QUESTIONS OF THE MONTH

K.V.RAO

In this forum, Telugu Jyothi publishes 20 interesting questions and their answers elsewhere in this issue.
This month's subject is "CHILI-THE HOT STUFF". To eat this fiery fruit is very discomforting; one bite and the mouth burns, the eyes water and the body sweats. One craves for water - yet the flavor makes us begging for more. Believe it or not, in USA alone, chili business is a 2 billion dollar business. Can you imagine : Had not Columbus brought back the seeds of what he thought as that of pepper to Spain and the rest of the world, where would be Indian curries and other tasty foods of the world? Now, for the questions ....

1. From which country did chili originate ?
2. How did the word 'chili' come into existance for this hot stuff ?
3. What is the botanical name of the chili plant?
4. What is the chemical that gives the taste/power to chili ?
5. How many kinds of chilies are there in the world ?
6. Chili fruit and pepper fruit are interchangebly used. Why and how did this confusion start ?
7. In what colors do chilies exist in the world ?
8. Is there a magazine exclusively for chillies on sales, production etc. ?
9. Is chili the most popular condiment in the world or in USA or in India. ?
10. What are the medicinal uses of chili ?
11. What are the non-medicinal uses of chili ?
12. What alcoholic and non-alcoholic beverages use chili ?
13. What vitamins are available in chili ?
14. What states in USA grow chillies ?
15. Is chili addictive, like cocaine ? Why do people crave for it ?
16. Does chili cause any stomach problems ?
17. Does chili cause cancer ?
18. How are chillies stored and preserved ? Is it eaten by pests ?
19. Is there any international control for chili production like OPEC ?
20. What is the chemical structure of capsaicin,the chief ingridient of chili?

For answers, please see Pg 37

---

### ANSWER TO LAST MONTH'S QUESTION OF THE MONTH

"K.V."

Q : There are two world capital cities which have all 5 vowels, namely a,e,i,o, and u. Name them.

A : Buenos Aires and Port-au-Prince.

### QUESTION OF THE MONTH

Q : On the face of telephones, you find 3 English letters for every digit from 2 thro 9. Can you give one English word which utilises all the digits ONLY ONCE ?

(Answer in next month's issue)

---

## మొదల్... ముగింపు.

"అవమానం! అవమానం!! పెళ్ళి చూపులకని పిలిచి ఇంత ఇన్సల్టు చేస్తారా?" అంటూ ఇంగ్లీషులోనూ, తెలుగులోనూ అరిచాడు హర్ష.

"అలా గొంతు చించుకోనక్కర్లేదు తమరు. అసలు ప్రశ్నాపత్రంలాగా షరతుల జాబితాయిచ్చి మీరు నన్ను అవమానించారు. ఒకరిని అవమానించినప్పుడు తిరిగి వాళ్ళకు మనల్ని అవమానించే హక్కు మనం ఇచ్చినట్లే... ఇప్పుడు నేను అవమానించినా, అసహ్యించుకున్నా న్యాయం నావైపుంది." అంది నిక్కచ్చిగా సంయుక్త.

"అమ్మా! పోదాం పద!! చదువుకున్నా నన్నుకున్న అహంకారంతో విర్రవీగుతున్న వాళ్ళని ఎవరూ పెళ్ళాడరు." తల్లీకొడుకులు లేచి నిలబడ్డారు. "బాబూ! ఏదో చిన్నపిల్ల, తెలియక..." అన్న కృష్ణశాస్త్రి గారిని ఆపి, "నాన్నా! నేను చిన్నపిల్లనూ కాదు. తెలియని పిల్లనూ కాదు. వాళ్ళను వెళ్ళనివ్వండి." వాళ్ళు గుమ్మం వరకూ వెళ్ళారు.

"ఆగండి!" ఆ స్వరంలోని దర్పానికి ధిక్కరించలేనట్టు శిలవిగ్రహాల్లా గుమ్మంలోనే ఆగిపోయారు వాళ్ళు.

"ఇదిగో మీరు తెచ్చిన పూలూ- పండ్లూ - నిబంధనావళి... మీ నిబంధనల కన్నింటికీ కట్టుబడే పౌరుష్యం అమ్మాయెవరైనా తటస్థపడేంతవరకు భద్రంగా దాచుకుని ఆమెకిద్దురుగాని..." అంది కర్కశంగా సంయుక్త. కోపంతో తల్లీకొడుకుల ముఖాలు కందగడ్డలయ్యాయి."

# Viswam & Associates

*Thoga Viswam*

826 Inman Avenue
Edison, NJ 08820

201-499-9825
201-530-9312

25 Mechanic Street
Red Bank, NJ 07701

---

*Our Financial Services "A-Team"* is a group of experienced advisors dedicated to the responsibility of offering all clients (Personal, Business, and Employer ) quality **Professional, Financial, Investment and Insurance** Services.

We are associated with a large number of **Fine Insurance Carriers and Investment Brokers** such as *Robert W. Baird Co. Inc.*, (*Member of New York Stock Exchange*).

**INSURANCE PRODUCTS**

*Life Insurance
*Short Pay Life Plan
*Insured Savings Plan
*Disability Income Plan
*Children's Education Plan
*Health Insurance Plan

**INVESTMENT PRODUCTS**

*Stocks, Bonds, Mutual Funds
*Tax Sheltered Limited Partnerships

**RETIREMENT PLANS**

*Keogh Plans
*IRA
*Pension Plan
*Profit Sharing Plan
*401(k) Plan
*Funding Options - Securities and CDs*

**ANNUITIES**

*Fixed & Variable

- **You can call us with complete confidence that you are getting the best.**
- **Our mission is to enhance the overall financial well-being of our clients.**

---

# CHAND PALACE

## FINE EXOTIC INDIAN CUISINE

Enjoy Authentic Indian Tandoori Entrees Brought Sizzling To Your Table From Our Charcoal Clay Ovens

• SEAFOOD • VEGETARIAN • MEAT DISHES

Prepared With Mild, Medium Or Hot Spices

Rated "VERY GOOD" By The N.Y. TIMES 1987

MasterCard
VISA

**539-7433**

79 Washington Street, Morristown
(Route 24 West)

Enjoy Our Special Buffet Lunch
Wednesday & Friday

BRING YOUR OWN WINE

**$6.00 OFF**
ANY DINNER CHECK For 2 Or More People
With Coupon - Limit 1 Per Table
Not To Be Combined With Any Other Offers
Expires 1988

**$3.00 OFF**
ANY LUNCHEON CHECK ($10.00 And Up)
Excluding Buffet
With Coupon - Limit 1 Per Table
Not To Be Combined With Any Other Offers
Expires 1988

**$3.00 OFF**
ANY TAKE-OUT ORDER ($10.00 And Up)
With Coupon - Limit 1 Per Table
Not To Be Combined With Any Other Offers
Expires 1988

# 1989 రాజాలక్ష్మి బహుమతులు:

మద్రాసు నగరంలోని శ్రీ రాజాలక్ష్మి ఫౌండేషన్ వారు 1989 రాజాలక్ష్మి బహుమతిని ప్రఖ్యాత రాజకీయ దురంధరుడు, స్వాతంత్ర్య యోధుడు, **డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డి** గారికి ప్రకటించారు. పండిత జవహర్లాల్ నెహ్రూ శత జయంతి సందర్భమున స్వాతంత్ర్య సమరములో పాల్గొని, భారత నేతలలో ఒకరైన శ్రీ రెడ్డిగారిని యీ బహుమతితో సత్కరించడం రాజాలక్ష్మి ఫౌండేషన్ సముచితంగా భావించింది. 25,000 రూపాయల నగదు, ప్రామాణిక పత్రము నవంబరు 19, 1989 మదరాసులో జరుగబోవు కార్యక్రమములో శ్రీ రెడ్డిగారికి సమర్పించుతారు. ఈ బహుమతి గ్రహీతను **తెలుగు కళా సమితి, న్యూజెర్సీ వారు**, అమెరికాకు ఆహ్వానించి, **"డా. కె.వి. రావు - డా. జ్యోతి రావు అవార్డు"**తో సత్కరిస్తారు. డా. గోపాలరెడ్డి గారు, ముఖ్యమంత్రిగా, కేంద్రమంత్రిగా, రాష్ట్ర గవర్నరుగా కోట్లకొలది భారతీయులకు సేవ చేయటమే గాక, సహజకవి, సాహితీ కర్త కూడా. మొత్తం 16 సంపుటాలను 12 సంవత్సరములలోపునే ప్రచురించారు. మూడు విశ్వవిద్యాలయములు ఆయనను "ఆచార్య" (డాక్టరేట్) బిరుదులతో సత్కరించారు. ఆగష్టు 5, 1907న, ఆంధ్రప్రదేశ్‌లోని నెల్లూరు జిల్లా, బుచ్చిరెడ్డిపాలెంలో జనన మంది, మచిలీపట్నం జాతీయ కళాశాలలోను, శాంతినికేతన్‌లోని విశ్వభారతి విశ్వవిద్యాలయములలోను విద్యాభ్యాసము చేశారు. అంతేగాక విశ్వకవి రవీంద్రనాథ టాగూర్ కవితలను ఆంధ్రీకరించారు. తెలుగు కళాసమితి ఈ బహుమతి గ్రహీతకు అభినందనలు తెలుపుతున్నది.

(**రాజాలక్ష్మి బహుమతి** ప్రతి సంవత్సరమూ సాహిత్య, కళా, విజ్ఞాన శాస్త్ర, సాంఘిక, సాంస్కృతిక రంగాలలో ప్రసిద్ధులైన వారిని సత్కరిస్తున్నది. 1979 లో స్థాపించబడిన రాజాలక్ష్మి ఫౌండేషన్ మేనేజింగ్ ట్రస్టీ **శ్రీ రమణయ్య రాజా గారు**, పలువురు ప్రముఖుల అభిప్రాయములను స్వీకరించి ఈ బహుమతి గ్రహీతను నిర్ణయిస్తారు. ఆగష్టు 15న ఈ బహుమతిని నిర్ణయించి, నవంబరు 19న ఒక ప్రత్యేక కార్యక్రమములో ఈ అవార్డును బహూకరిస్తారు. దీనికి అనుబంధంగా **తెలుగు కళాసమితి** వారు ఈ గ్రహీతను అమెరికాకు ఆహ్వానించి **డా. కె.వి. రావు - డా. జ్యోతిరావు** గారలు ఉంచిన $1500 నగదును, అవార్డును సమర్పిస్తారు. ఈ కార్యక్రమ వివరములు తరువాత తెలుపబడుతాయి.)

**శ్రీ రాజాలక్ష్మి ఫౌండేషన్ వారు** ప్రతిసంవత్సరము సమర్పించే **సాహితీ అవార్డు** ఈ సంవత్సరం, ప్రఖ్యాత కవి, విమర్శకుడు, సాహిత్యవేత్త **డా. తిరుమల రామచంద్ర** గారికి ప్రకటించింది. డా. రామచంద్రగారు ఆంధ్రప్రభ, ఆంధ్రపత్రిక వారపత్రికలలో వివిధరంగములలో పనిచేశారు. ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడెమీ సభ్యులు కూడా. తెలుగు కళాసమితి డా. రామచంద్రగారికి అభినందనలను తెలుపుతున్నది.

## RAJALAKSHMI AWARD FOR 1989.

The prestigious Raja Lakshmi Award from Sri Raja Lakshmi Foundation of Madras for the year 1989 is awarded to **Dr. Bezawada Gopala Reddy**, an elder statesman and a veteran freedom-fighter. In the birth centenary year of Pandit Jawaharlal Nehru who paved a progressive path for the nation, Sri Raja Lakshmi Foundation thought it fit to honor a freedom-fighter and a national leader who has had the privilege of working closely with that great leader as a member of his cabinet and also served the nation in several capacities. The award consisting fo Rs. 25,000 and a citation will be presented to him on November 19, 1989, at a funciton at Madras. In his capacity as the recipient of the this award, Dr. Reddy will be invited to the United States by the Telugu Fine Arts Society, New Jersey to receive "Dr.K.V. Rao - Dr. Jyothi Rao Award". Dr. Reddy besides being a Chief Minister, Union Minister and a State Governor serving many millions of Indians, he is a poet in his own right and published 16 volumes of poetry in the span of less than 12 years. Three Indian Universities awarded him the honorary doctorate degrees. Born on August 5, 1907, in Buchireddypalem in Nellore District, Andhra Pradesh, Dr. Reddy had his education at the National College, Machilipatnam and Vishwabharati, Santiniketan. He also translated several volumes of Ravindranath Tagore's literature.

**RAJA-LAKSHMI AWARD**, is an annual award instituted by Sri Raja-Lakshmi Foundation, Madras in 1979 to promote literature, arts, sciences, humanities and other intellectual pursuits, and to honor distinguished personalities in the fields. The Award is made by the Managing Trustee of the Foundation, Sri P.V. Ramanaiah Raja, a businessman of madras, in consultation with a panel of advisors. It is announced on August 15, and presented on November 19 at a function every year. Telugu Fine Arts Society, New Jersey,USA, honors the recipient by inviting him/her to US and presenting him with $1500 and an Award instituted by Dr. K.V. Rao and Dr. Jyothi Rao of New York.

Sri Raja Lakshim Foudation feels proud in also announcing its literary award of Rs.10,000 to **DR. TIRUMALA RAMACHANDRA, the well-known poet, critic and literateur.** Dr. Ramachandra served in many capacities with Andhra Prabha, Andhra Patrika weeklies and also as a member of AP Sahitya Akademi. TFAS congratulates the winners of the awards.

తెలుగు వారి కోసం ప్రత్యేకంగా

# TASNEEM, M.D.

PEDIATRICS

Infants, Children And Adolescents

OFFICE HOURS BY APPOINTMENT

136-30 SANFORD AVE., SUITE B
FLUSHING, NY 11355

(718) 358-3100

CORALS, PEARLS , JADE , CRYSTALS
TURQUOISE AND COSTUME JEWELRY
AT DISCOUNT PRICES

## NEETHA CORALS

IMPORTER

CALL : NEETA ACHARYA
TEL 718-779-2947
34-36 , 70 TH STREET
JACKSON HEIGHTS, NY 11372

* 4 BLOCKS FROM SAM & RAJ *
* 2 MILES FROM HINDU TEMPLE VIA NORTHERN BLVD *
* OPEN 7 DAYS BY APPOINTMENT
* MAIL ORDERS WELCOMED

BOJEDLA & COMPANY

PUBLIC ACCOUNTANT

Corporate Taxes — Partnership Taxes

Individual Taxes — Investment Analysis

AND

Tax Planning

CALL FOR AN APPOINTMENT

(914) 963-5280 (Between 9 AM - 3 PM)

(914) 968-9482 (Between 7 PM - 12 AM)

"SERVICE OFFERED AT OUR BEST"

R.K. VIDEO DUB
PAL • NTSC • SECAM

PROFESSIONAL QUALITY CONVERSION OF VIDEO CASSETTE THROUGH:

**DIGITAL SYSTEM**

PAL to NTSC, NTSC to PAL, SECAM to NTSC, VHS, BETA, U-MATIC (3/4")


DIGITAL COMPUTERIZED MACHINE

ASK FOR BELANI

**R.K. VIDEO DUB, INC.**

60-15 ROOSEVELT AVE., WOODSIDE, N.Y. 11377
(718) 639-2881 • (1-800) 851-8514

We have made it more convenient for you now. Just drop off your tape at SAM & RAJ in Jackson Heights. We will collect it, convert it and leave it at SAM & RAJ for you to pick up.

ASK FOR LILU **SAM AND RAJ (718) 803-1013**

WE DO VIDEO COVERAGE OF WEDDINGS
$35 — 1/2 Hour (min. 3 Hrs.)

***SPECIAL OFFER***

**GET $5 OFF**

Regular Price of $39.95 per tape up to 3 hours
WITH THIS COUPON

(Limit 1 coupon per conversion. Offer expires 7/31/88.)

EXTRA COPY $15 ONLY

## గళ్ళనుడికట్టు - 18 - బొడ్డుగారు సరోజిని

ఈస్ట్ సెటాకెట్, NY



ఆధారములు:

అడ్డము:

1. పాపములను హరించువాడు.
4. నిముషం
8. కంసుని రాజధాని
9. దశరథ తనయ
10. రూపం
12 - - మాతరం
13. భగవానునిదగ్గర వెలిగించుటకు ఉపయోగించునది.
14. వచ్చేవాడు వస్తాడా?
15. చేయువాడు
16. వాసవదత్త రేడు.. తారుమారయాడు
17. శ్రీవిష్ణువక్షస్థలవాసిని
18. తామెత్తులు
20. తారుమారయిన వానరుడిలో మనిషి
21. కలగాపులగమైన జాపత్రిలో మందులలో వాడేది
23. తలక్రిందులైన గౌరవనీయా!
25. ప్రహరీ లోపల
26. సెలవురోజులు - గ్రామ్యం
27. పడుగు — —.
28. తలక్రిందులైన ముముక్షువు
29. — — — — — చోట అధికుల మనరాదు.. (వేమన)
31. వ్రాత
32. ప్రథమం
33. అడవి.
35. శివునికి నేత్రముల నర్పించిన భక్తుడు
37. సమ్మతము
38. మంగళ వాచకము
39. వానలొస్తే వీటి బాధ
40. వాడించువాడు
41. అడుగులు
42. నాడి కతిపేది (వత్తులోపించింది)
43. నాశము లేని పదము
45. — — — — పట్టాడు (కలగాపులగం)
46. మార్గము
47. — — — బియ్యం (అక్షరముల మార్పు)

నిలువు:

2. పాండురంగ భక్తుడు
3. పాండురంగని కుమ్మరి భక్తుడు
4. ఒరుపు
5. శ్రీకృష్ణుని మేనమామ
6. అల్లరి వాడు.. కలగాపులగం
7. ప్రణవాక్షరం
11. వేయిచేతుల క్షత్రియ రాజు
12. నూరు
14. పూజచేయుటకైన - - - గ్రంథము
17. రక్తారని
19 - - కుంటాడుదేవుడు (క్రిందనుంచి)
22. శివవంతు దినము
24. కానే కాదు .. నాణెము
25. నిరాహారంతరునాతమేది.
26. పాములకు శత్రువు
29. అచ్చులలో మొదటి అక్షరముతో పరమాత్ముని స్మరణ
30. సహోదరులు
32. నిలిపి, క్రిందనుండి
35. గజరాజు రక్షకుడు (కలగాపులగమయింది)
36. వామనుడు — — — — — శుక్రాచార్యుని వాక్కు కలగాపులగమయింది
33. వార్ధక్యము (క్రిందనుండి)
39 ప్రపై
44. చిన్న దూడ
46. పలకలో మధ్య లేదు
48. (స్త్రీ) - కలగాపులగం

(జవాబులు 27 వ పేజీలో)

## భగవంతుడు

నల్లగోవు, తెల్లగోవు, ఎర్రగోవు - ఏగోవు పాలైనా తెలుపే, మానవులందరిలోనూ ప్రవహించేది ఒకే యెరుపు రక్తం... భగవంతుని దృష్టిలో కులమత భేదాలు లేవు.

భగవంతుడు కరుణానిధి. ఏపేరుతో పిలచినా పల్కును. ఆయన పూజకు అందరూ అర్హులే!

భగవన్నామం - అతి పవిత్రమైనది. దానికి 'మైల" అనేదిలేదు. ఎచ్చటవున్నా. ఏ పనిచేస్తున్నా ఆయన నామాన్ని స్మరించవచ్చును.

భగవంతుని చూడని నేత్రములు నేత్రములే కావు. ఒట్టి గాజుబుడ్లు.

భగవంతుని సుగుణంగా (సాకారముగా) గాని నిర్గుణంగా (నిరాకారుడుగా) గాని ఆరాధించ వచ్చును. దీపంనుంచి దీపకాంతిని విడదీయ లేనట్లు - సుగుణ నిర్గుణములకు భేదమేలేదు.

భగవంతుని మధుర స్వరూపుడు. పంచదార చిలుకను ఎటునుంచి కొరికినా తీపియే. అట్లే భగవానుని పాదములు, అధరము, నయనము— అన్నీ మధురమే. అసలు తానే మధుర స్వరూపుడు.

నీకూ, నీఫోటోకూ తేడా వుంటుందా? ఉండదు. అట్లే భగవంతునికి, భక్తునికీ ఏమాత్రం తేడావుండదు.

సూర్యునికాంతి అందరిపైన సమంగా ప్రసరిస్తున్నట్లు భగవానుని కృపావర్షంలో కూడా యేమాత్రం భేదం లేదు.

ఆకాశంలో నక్షత్రములు పగటిపూట కనపడనంత మాత్రాన లేవంటే ఎవరైనా నమ్మగలరా? అటులనే భగవంతుడు నీకు కనిపించనంత మాత్రాన లేడనటం హాస్యాస్పదమే.

హృదయం పవిత్రంగా, నిర్మలంగా వుంచుకోగలగాలి. అపుడే భగవానుడు మీ హృదయ మందిరంలో శేషశయనుడై నిద్రించేది.

ఫీజు యింత అని చెప్పని వైద్యునికి ఎక్కువ ఫీజు ముట్టచెపుతాం. అలాగే కోరికలు లేకుండా పూజిస్తే దేవుడు మనకు అన్నీ అధికంగానే ప్రసాదిస్తాడు.

నిచ్చలమైన నీటిలో చంద్రుడు చక్కగా కనబడినట్లు సంకల్ప రహితమైన మనసులో భగవంతుడు స్పష్టంగా భాసిస్తాడు.

శ్రీమన్నారాయణుని రెండు పాద పద్మములపై నీ రెండు చేతులూ ఉంచు. ఒకచేతో ప్రాపంచిక వ్యవహారాలను చక్క పెట్టుకొని తిరిగి ఆయన పాదాం చెంతకు జేర్చు. అటు ఆత్మానందమూ లభిస్తుంది. నారాయణుని భార్య అయిన లక్ష్మీదేవి కటాక్షమూ కల్గుతుంది. అనగా సకల దరిద్రాలూ తీరుతవి.

భగవంతుణ్ని కోరికలతో పూజించరాదు. సత్పురుషులు గోరువారు నిష్కామంగానే ధ్యానించాలి.

భగవానుడు మనకీజన్మను ప్రసాదించినది. ఆయనను తెలుసుకొనుటకు గాని, మూడుసార్లు భుజించి నాలుగు పర్యాయములు బాహ్యానికి వెళ్లుటకు గాదు.

భగవంతుడు అవతారం దాల్చినపుడు మానవునివలె ప్రవర్తించును. సగుణ, నిర్గుణ రహితమైన ఆత్మవస్తువు సగుణ రూపంగా దర్శనమిస్తే నమ్మలేరు - మానవుడు దేవుడెలా అవుతాడు? అని తలపోసెదరు ... పోని నిర్గుణంగా దర్శనమిస్తే కనపడని వస్తువునుగూర్చి అసలే నమ్మరు, ఎలా?

ఎన్నో సంవత్సరాల
అనుభవంతో

**I A T A**

**With Best Compliments From**

*"For a fare deal ........" dial*

"మీ ప్రయాణ సౌకర్యాలకు, వసతులకు మమ్మల్ని సంప్రదించండి. మీ రక్షణే మా కర్తవ్యం"..................

## SKYLINE INTERNATIONAL TRAVEL CORP.,

307 East 44th. Street Suite 514
New York, N.Y. 10017

*All domestic and International Travel.*
*Prompt and Excellent Service.*
*Competative Air Travel Fares.*

*For more Information please call:-*
*Mr.VIVIAN*
*Chairman*

*Tel : 212-573-9016*
*212-370-9392*
*Telex : (ITT) 4941370*
*(answer back) SKYLINE*

---

718-899-5959

OPEN SEVEN DAYS A WEEK

# ALI ENTERPRISES

# AUDIO VIDEO OUTLET, INC.

**73-08 37TH AVENUE, JACKSON HTS. NY 11372**

TV'S, VCR'S, MAJOR APPLIANCES, ETC. (110-220 VOLTS)

RETAIL . WHOLESALE . EXPORT

MAIL ORDERS EXECUTED PROMPTLY

BIGGEST EXPORTER OF 220 VOLTS APPLIANCES TO INDIA

SPECIAL DISCOUNTS FOR TFAS MEMBERS

## ఇందుప్రియ - నవల

## (3) - పాటిబండ్ల విజయలక్ష్మి

మద్రాసు చేరిన ఇందుకు సెంట్రల్ స్టేషన్‌ను చూస్తుంటేనే, భయంగా అనిపించింది. అంతు తెలీకుండా వున్న ఆ ప్లాట్‌ఫారాలూ, వాటినిండా గుంపులుగా నిండివున్న జనసందోహమూ, ఎటు వెళ్ళాలో ఏం చేయాలో అర్థంకాని ఆ భాషా వింటుంటే, ఒక్కసారిగా మరేదో లోకంలో విసిరేసినట్లుగా అనిపించి బిక్కముఖం వేసుకొని, అన్నవైపు చూసింది. మురళి పరిస్థితీ అలాగే వుంది. వసుధ, గౌతమ్ రాకపోతే తనూ ఇందూ ఎటు వెళ్ళాలి? భాషతెలీని ఆ వూళ్ళో వాళ్ళ అడ్రసు కనుక్కొని వాళ్ళిల్లు చేరగలరా? అని ఆలోచిస్తూ అటూయిటూ దిక్కులు చూస్తున్న మురళి.

"వసూ! యిటూ" అంటూ ఇందు వేసిన కేకకు తిరిగి చూశాడు. అప్పుడే నవ్వుతూ వస్తున్న వసుధ, గౌతమ్, వసుధ తండ్రి నారాయణరావు కనిపించడంతో ఎక్కడలేని ధైర్యం వచ్చిన మురళి నవ్వుతూ గౌతమ్ అందించిన చేయందుకొన్నాడు.

సారీ! ఇందుప్రియా మేం రావడం ఓ అయిదు నిముషాలు లేటైంది. ఈలోపు మీ ఫ్రెండ్ నన్ను ఒకటే కంగారు పెట్టేసింది. మధ్యలో ఓ ఆఫీసుకి వెళ్ళిరావలసి రావడంతో కొద్దిగా లేటైంది, పదండి వెళదాం సామానంతా యిదేనా? కూలీ.... అంటూ కూలీకి సామాను వప్ప జెప్పే ప్రయత్నంలో పడటంతో స్నేహితురాళ్ళిద్దరూ ఒకరినొకరు పరీక్షగా చూసుకుంటూ మెల్లగా కబుర్లు చెప్పుకుంటూ గౌతమ్ మురళిల ననుసరించి బయటకు నడిచారు.

* * *

అప్పటికి ఇందుప్రియ మురళి మద్రాసువచ్చి నాలుగురోజులైంది. గౌతమ్ ఏదో షూటింగ్ వుండటం వల్ల బిజీగా వున్నాడు. టైమ్ దొరికి నప్పుడు ఆ కంపెనీ కారుపంపి ఎక్కడైనా వెళ్ళి చూసి రమ్మనమనేవాడు. ఇందుప్రియకుగానీ, మురళికిగానీ ఊరు చూడాలనే సరదాలేదు. ఇందుప్రియ వచ్చిన పనికోసం యింకా ప్రయత్నాలే మొదలుపెట్టలేదు. రోజులు గడిచిపోతున్నాయని బాధపడుతుంటే, పెద్దగా పరిచయమైనాలేని గౌతమ్ ఇంట్లో తేరగాతిని కూర్చోవాలంటే బాధగా వుంది మురళికి. అందుకే ఆ రోజు కారు తీసుకొనివచ్చిన డ్రైవరుకు చెప్పాడు, తమకు తక్కువ అద్దెకో ఒక చిన్న యిల్లు చూసిపెట్టమని

"రేపుచెబుతాను సార్!" అన్న డ్రైవర్ మాటలు విన్న వసుధ

"ఎంటన్నయ్యా అంత తొందరపడుతున్నారు. మా ఇంట్లో వుండటం అంత యిబ్బందిగా వుందా?" అంది నిష్ఠురంగా.

"ఛ! అదికాదమ్మా! మాకేం ఇబ్బంది? కానీ. ఏదో ఒక యిల్లు త్వరలో చూసుకుంటే అమ్మ నాన్న యిక్కడికి వచ్చేస్తారు. నేను ఊరెళ్ళిపోతాను. నేను ఎక్కువరోజులు వుండటానికి కుదరదు కదా! అందుకని పైగా యిది బస్తీ యిక్కడ బంధువులు, చుట్టపు చూపుగా వచ్చి చూసిపోవాలే కానీ నిలువ వుంచే అన్నివిధాలా యిబ్బందే మీకు."

"మాకేం యిబ్బంది. మీరు ఊరికే బాధపడిపోతున్నారు. ఆయన షూటింగ్‌కు వెళితే ఒక్కదాన్ని బిక్కు బిక్కు మంటూ గడిపేదాన్ని. మీరు రావడంవల్ల టైమ్ ఎలాగడిచిపోతుందో తెలీకుండా వుంది. మీరు వేరేయిల్లు తీసుకొని వెళ్ళిపోతామంటేనే భయమేస్తోంది" అంటున్న వసుధ మాటలు మధ్యలోనే ఆపుతూ

"ఏం మహాతల్లీ! కొంపదీసి మమ్మల్ని మీ ఇంట్లోనే ఉంచి పొమ్మంటావేమిటి? గౌతమ్‌గారి సంగతేమో కానీ, మీ ఇల్లుగలావిడ యిప్పుడే ఖాళీ చేయమంటుంది ఈ విషయం వింటే ఇప్పటికే ఆవిడ టాంకులో నీళ్ళన్నీ నీళ్ళకే చాలవని తెగబాధపడిపోతోంది మీవారు షూటింగ్‌కి వెళ్ళినప్పుడల్లా నువ్వు మా ఇంటికివచ్చేలా దగ్గర్లో యిల్లు చూడమని చెప్పు ఆ డ్రైవర్‌తో. మరో విషయం, ఈరోజు గౌతమ్ గారికి నా విషయం గుర్తుచేయి. ఆయన పూర్తిగా మరిచిపోయినట్లున్నారు" అంది ఇందు నవ్వుతూ

"అలాగే తల్లీ త్వరగా బయలుదేరితే అలా బీచ్‌కు వెళ్ళొద్దాం" అంటున్న వసుధను అనుసరించి వంటగదిలోకి వెళ్ళింది నవ్వుతూ ....

అదృష్టవశాత్తూ, అనుకున్న ప్రకారం గౌతమ్ యింటిదగ్గరలోనే ఒక అవుట్ హౌస్ నూటపాతిక రూపాయల్లో దొరికింది. అదే మహా భాగ్యంగా అనిపించింది ఇందుప్రియకు, మురళికి. ఆ యింట్లోకి చేరిపోయారు. వసుధ సాయంతో యింట్లోకి కావల్సిన కొన్ని సామాన్లు కొన్నారు మురళి ఇందూ.

ఆ రోజు వసుధనూ, గౌతమ్‌నూ, నారాయణరావుగారినీ, టీకి పిలిచింది. ఇందు చాపమీద బెడ్డింగ్‌పరచి నీట్‌గా దుప్పటి వేసింది స్వీటూ, హాటూ బజారు నుంచి మురళిచేత తెప్పించి టీ పెట్టింది. వచ్చిన అతిథులకు స్వీటూ, హాటూ అందిస్తుంటే చిన్నగా నవ్వుతూ "మొత్తానికి మీరు అనుకొన్నదాంట్లో ఒక భాగాన్ని సాధించారు ఇందుప్రియా! మద్రాసులో జీవితం ప్రారంభమైందన్న మాట" అంటున్న గౌతమ్ మాటలకు తనూ నవ్వుతూ.... అది అనుకున్నది సాధించకుండా వదలదండీ. పట్టువదలని విక్రమార్కుడిలా" అంది వసుధ.

నేను ఏం సాధించాలన్నా మొదట కావలసింది మీ సహకారం. నాకు తెలిసిన ఒకే ఒక వ్యక్తి నా వసుధ. ఈ మహానగరంలో మీ యిద్దరూ లేకపోతే బహుశా నేను ప్రయత్నాలు చేయడం అంత తేలికైన పనికాదేమో! నేనేం సాధించలేనేమో! అనిపిస్తోంది" అంటున్న ఇందు ప్రియవైపు తృప్తిగా చూస్తూ ఒక రకంగా మీరన్నమాట నిజం. ఈ సినిమాలోకం చాలా విచిత్రమైంది. ఎవ్వరూ తెలీకుండా ఈ లోకంలో ప్రవేశించాలంటే చాలా కష్టమైన విషయం సాధించేదానికన్నా కోల్పోవలసినవే ఎక్కువ వుంటాయి. ఎనీహౌ మీకా భయంలేదు. మీరు మా ఇంటికి వచ్చిన వేళావిశేషం నాకు ఫస్టుటైమ్ ఒక పిక్చర్ డైరెక్టుచేసే ఛాన్సు వచ్చింది. అంతా క్రొత్త వాళ్ళతో తీయాలని ఆ ప్రొడ్యూసర్ అభిప్రాయం. కానీ అందులో కొంత మార్పుతో అతన్ని ఒప్పించాను. అదేమిటంటే హీరోయిన్ మట్టుకు క్రొత్త అమ్మాయి హీరో యిప్పటికి సూపర్ స్టార్స్‌లో ఎవరినైనా ఒకర్ని ఎన్నుకోమన్నాను.

అలా ఎందుకన్నానో తెలుసా? అంతా క్రొత్తవాళ్ళతో తీస్తే సినిమా సక్సెస్ అయినా పెద్దగా మీకు అవకాశాలు వస్తాయని చెప్పలేము. అదే సూపర్ స్టార్స్‌లో ఎవరి ప్రక్కనైనా మిమ్మల్ని హీరోయిన్‌గా బుక్ చేస్తే పిక్చర్ ఫ్లాప్ అయినా మీకు పిక్చర్స్ వచ్చే అవకాశం వుంటుంది.

"చాలా కరెక్టుగా చెప్పారు. పాతఆర్టిస్టుల దగ్గర నటిస్తున్నప్పుడు మనకు తెలీని విషయాలు నేర్చుకొనే అవకాశం మననిమనం సరిదిద్దుకొనే ఛాన్సూ కలుగుతుంది. అదే క్రొత్తవాళ్ళైతే వాళ్ళకూ కష్టమే, మనకూ కష్టమే మీ పిక్చర్ ఎప్పుడు ప్రారంభిస్తున్నారు....నాకు తప్పకుండా అవకాశముంటుందా?" ఆత్రుతగా అడుగుతున్న ఇందుప్రియ చేతిలో నుంచి 'టీ' కప్పు అందుకుంటూ

వచ్చే నెలలోనే షూటింగ్ ప్రారంభించాలని అనుకుంటున్నాము. ఈలోపు స్క్రిప్టువర్క్ పూర్తి చేసుకోవాలి. సూపర్‌స్టార్ శ్రీహర్ష దగ్గర కాల్‌షీట్స్ అడ్జస్టు చేసుకోవాలి నాకు ఎప్పుడు కావాలన్నా డేట్స్ యిస్తానని ఆయన ఎప్పుడో మాటిచ్చారు. ఆ అవకాశాన్ని యిప్పుడు ఉపయోగించుకోందా మనుకుంటున్నాను. నారాయణరావు అంకుల్ మాట వాళ్ళకు వేదం. కనుక పిక్చర్ రెండు నెలల్లో పూర్తి చేయవచ్చని నా నమ్మకం. మీ డేట్స్ ప్రాబ్లమ్ యిప్పటికి లేదు. కనుక రెండు నెలల వరకూ మీడేట్స్ అన్నీ నావే ఆ తర్వాతకూడా మీరు నన్ను కన్సల్ట్ చేయకుండా ఎవ్వరికీ డేట్స్ ఇవ్వకూడదు. మొట్టమొదటి ఛాన్సు ఇస్తున్న వాడిని కనుక నాకామాత్రం ప్రిఫరెన్స్ యివ్వక తప్పదు.

"ఓ! ష్యూర్! మీరు, నారాయణరావు అంకుల్ నా శ్రేయోభిలాషులు. మీరెలా చెబితే అలాగే. వసుధకు చెప్పకుండా ఇన్నాళ్ళూ నా జీవితంలో ఏదీ చేయలేదు. యిప్పుడు యిక నుంచీ మీకు చెప్పకుండా ఏ చిత్రాలు ఒప్పుకోను" అంటున్న ఇందువైపు ఒక్కక్షణం అలాగే చూస్తుండిపోయిన గౌతమ్

"థాంక్యూ వెరీమచ్ ఫర్ ది టీ మరింక మేం వెళ్ళివస్తాం" అంటూ లేచి నుంచోగానే వసుధకూడా లేచింది. వస్తానమ్మా! ఇందూ! నువ్వు నిశ్చింతగా వుండు మీ అంకుల్ అండదండలు నీకెప్పుడూ వుంటాయి. నాకు వసుధ ఒకటి, నువ్వొకటి కాదు అంటున్న నారాయణరావు కాళ్ళకు నమస్కరించింది ఇందు.

అన్నమాట ప్రకారం అదృష్టవశాత్తూ గౌతమ్, డైరక్టర్‌గా ఛాన్సు రావడంతో, అతను ఇందును ప్రొడ్యూసర్స్‌కు చూపించడం శ్రీహర్షతో కూడా కన్సల్ట్‌చేసి వాళ్ళు ఓ.కె. అనడం ఒకేసారి జరిగిపోయాయి.

ఇందుప్రియ ఆనందానికి అవధులు లేవు. పిక్చర్‌కు సైన్ చేయ

గానే వాళ్ళిచ్చిన అడ్వాన్స్ డబ్బుతో రెండువందల యాభై రూపాయల్లో ఒక చక్కటి పోర్షన్ చూసుకొని, అందులోకి మారిపోయారు గౌతమ్ సలహామేరకు వసుధను తోడు తీసుకొని యింట్లోకి కావలసిన కొద్ది ఫర్నిచర్ కూడా తీసుకుంది ఇందుప్రియ. మురళి ఊరెళ్ళి తల్లినీ, తండ్రినీ పంపించాడు నారాయణరావుకూడా వేరే రూం తీసుకొని ఉండటమెందు కని, తమతోపాటే ఇందు బాగోగులు చూస్తుండమన్నారు.

మొట్టమొదటి రోజు షూటింగ్‌లో పాల్గొనడానికి వెళ్ళిన ఇందుతో పాటు తల్లి, వసుధకూడా వెళ్ళారు. శ్రీహర్ష సూపర్‌స్టార్‌గా ఎంతో పేరు తెచ్చుకున్న నటుడు. అతని ప్రక్క నటించే అవకాశం కలగటం ఇందు సినీ జీవితానికి ఒక స్వర్ణావకాశంగా ప్రొడక్షన్ వాళ్ళందరూ అను కుంటుంటే వింటున్న ఇందు మనసు ఆనందతరంగాల్లో తేలిపోతోంది. ఆ ప్రొడక్షన్ కంట్రోలర్ నారాయణరావు అంకుల్ కావడంకూడా తన అదృష్టమే. మేకప్ చేయించుకుంటున్న ఇందు దగ్గరకు వచ్చిన అసోసి యేట్ డైరక్టర్ సుధు ఆ పూట తీయబోయే సీన్‌గురించి చెప్పి, ఆమె చెప్పాల్సిన డైలాగ్స్ చెప్పడం మొదలుపెట్టాడు. డైలాగ్ చెబుతూ అతను ప్రదర్శిస్తున్న హావభావాలు చూస్తుంటే ఇందుకు నవ్వొస్తోంది. అతనికి కొద్దిగా నత్తి ఉండటంతో అక్షరాలు తమాషాగా వత్తి పలుకుతూ నానా అవస్థపడి సీన్ మొత్తం చదివి ఇందు చేతికి యిచ్చి వెళ్ళాడు.

పేపర్‌వైపు చూస్తూ తనలో తానే నవ్వుకుంటున్న ఇందు పెదాలకు లిప్‌స్టిక్ వేయబోయిన మేకప్‌మాన్ వేణును వారించి తనే లిప్‌స్టిక్ వేసు కొని అతనికి చూపించింది " సరిగ్గా ఉందండీ! అసలు మీ లిప్స్ చాలా కరెక్టుగా వున్నాయి. లిప్‌స్టిక్ వేయటానికి కష్టపడనవసరం లేదు. ఎవ రైనా వేసేయవచ్చు" అంటూ నవ్వుతున్న వేణు ఇందు ముఖం సీరియస్ కావడం చూసి, సైలెంట్‌గా డ్రెస్ కడగమని అసిస్టెంట్‌కు పురమా యించి, రెడ్‌రోజ్ బ్రష్ తీసుకొని ఫైనల్‌గా ఇందు బుగ్గలపై రోజ్ పౌడర్ అద్దాడు మేకప్ పర్వం అంకటితో పూర్తి కావడంతో వేణుకు థ్యాంక్స్ చెప్పి కాస్ట్యూమ్స్ తీసుకొని డ్రెసింగ్ రూంలోకి వెళ్ళింది. బ్లౌజుకు హుక్స్ కుడుతున్న కుర్రవాడిని బయటికి వెళ్ళమని చెప్పింది ఇందు. వాడు మౌనంగా బ్లౌజ్ అక్కడ పెట్టి బయటకు వెళ్ళాడు ఇంకా అక్కడే నిలబడి ఇందు చీరా బ్లౌజు వున్న హ్యాంగర్ ఆమెకు చూపిస్తూ. ఈపూట ఈ డ్రెస్ వేసుకోవాలట. బ్లవుజ్ సరిపోయిందో లేదో చూసు కోండి" అంటూ తలుపులు దగ్గరకు వేస్తున్న చీఫ్ కాస్ట్యూమర్‌వైపు వెర్రిగా చూసింది ఇందుప్రియ.

"ఫిటింగ్ సరిగ్గా కుదిరిందో లేదో చూడాలి కదా! మేం మగవాళ్ళ మని మీరు సిగ్గుపడాల్సిన పని లేదు. ఇది రొటీన్ అయిపోయి మేం ఆడవాళ్ళలో ఆడవాళ్ళుగా కలిసిపోయాం. భయ్యాలేదు వేసుకోండి" వెకిలిగా నవ్వుతున్న కాస్ట్యూమర్‌ను చూస్తుంటే ఇందుకు వాళ్ళంతా కారంరాసుకున్న ట్లయింది. మొట్టమొదటిరోజే వాళ్ళతో యుద్ధానికి దిగితే తన్ను అణగ ద్రొక్కేయడానికి ప్రయత్నించడానికి, తనే శత్రువులను తయారు చేసు కున్నట్లు అవుతుంది. సమయానికి అమ్మా, వసుధ స్టూడియో అంతా చూసి వస్తామని వెళ్ళారు. ఏది ఏమైనా ఈ పరిశ్రమలో నిలదొక్కోవ డానికి తన ఆవేశాన్ని కొంత తగ్గించుకొని సమయానుకూలంగా మాట్లాడుతూ, అందరితో మంచిగా వుండక తప్పదు, అనుకున్న ఇందు చిన్నగా నవ్వుతూ "చూడండీ! మీరు ఆడవాళ్ళలో ఆడవాళ్ళుగా కలిసి పోయి ఉండవచ్చు. కానీ నేను డ్రెస్ చేసుకునేటప్పుడు ఆడవాళ్ళను కూడా దగ్గర ఉంచనివ్వను. అంతే ఆడవాళ్ళలోకూడా నేను కలవనన్న మాట" అంది మృదువుగా నవ్వుతూ.

"భలే జోక్ చేశారండీ! సరే నేను బయటకు వెళతాను మీరు డ్రెస్ చేసుకొని అయిపోగానే పిలవండి. ఫిటింగ్‌లో ఏమైనా లోపం ఉంటే సరిచేస్తాను" అంటూ పెద్దగా నవ్వుతూ బయటకు వెళ్ళి తలుపు దగ్గరగా లాగడంతో తేలిగ్గా ఊపిరి పీల్చుకున్న ఇందు బోల్ట్ బిగించి డ్రెస్ చేసుకుంది. ఇందు డ్రెస్ చేసుకునేలోపల గౌతమ్ రెండుసార్లు రూమ్‌దగ్గరకు వచ్చి వెళ్ళాడు.

ఆకాశంరంగు షిఫాన్ చీరమీద చిన్న జరీపూలతో మధ్య మధ్య ముత్యాలు పేర్చి చేసిన జరీవర్క్ ఎంతో బాగుంది దానికి తగ్గట్లు యు షేప్ నెక్‌తో అద్దినట్లు కట్టిన పీలిరంగు బ్లవుజ్ ఇందు అందాన్ని మరింత యినుమడింపజేసింది.

ఇందుప్రియ సెట్‌లోకి అడుగుపెట్టగానే ఒక్కసారిగా అందరి దృష్టీ ఆమెపై పడింది. ప్రెస్ ఫొటోగ్రాఫర్స్ ఫొటోలకు యాంగిల్స్ సరి చూసుకొంటుండగానే శ్రీహర్ష తనకు నమస్కరిస్తున్న ఇందువైపు చూసి నవ్వుతూ ప్రక్కన ఉన్న కుర్చీ చూపించాడు. ఆ ప్రక్కనే కూర్చొని వున్న గౌతమ్ లేచి కెమెరామెన్ సుమన్‌ను పిలిచి ఇందును పరిచయం చేశాడు.

కొత్త హీరోయిన్‌ను ప్రెస్‌వారికి పరిచయం చేయండి. గౌతమ్! అనగానే ఒక రిపోర్టర్ ముందుకు వచ్చి "సార్! కొత్త హీరోయిన్‌కు కొత్త పరిచయాలు మీద్వారా అయితే బావుంటుంది కదా వెరైటీగా" అన్నాడు. ఆ హీరోకి కాకా పడుతున్నాడన్న సంగతి అందరికీ తెలిసినా వెర్రినవ్వులు నవ్వుతూ "అవునుసార్! అలా చేయండి బావుంటుంది. అన్నారు గౌతమ్‌తో సహా మిగతావారంతా. "ఓ కే మీ మాటెందుకు కాదనాలి? ఈమె ఇందుప్రియ గ్రాడ్యుయేట్. కాలేజ్ రోజుల్లోనే స్టేజ్‌పై ఉత్తమ నటిగా ప్రశంసలందుకొని, కళామతల్లికి సేవ చేయాలనే ఉత్తమాభిరుచితో మద్రాసు వచ్చారు. ఈమె భవిష్యత్ ఉజ్వలంగా ఉంటుందని చూడగానే నాకు నమ్మకం కలిగింది. అందుకు మీ అందరి సహకారంకూడా ఎంతో కావాలి. ఈ చిత్రంద్వారా ఈమెకు, ఈమెద్వారా ఈ చిత్రానికి గుర్తింపు రావాలని మనసారా కోరుకుంటున్నాను" అంటూ చిన్న సైజు ఉపన్యాసం ఇచ్చిన శ్రీహర్ష చనువుగా ఇందు చేయి పట్టుకొని "ఐ విష్ యు ఆల్ సక్సెస్ యిన్ యువర్ లైఫ్" అంటూ షేక్‌హాండ్ ఇచ్చాడు. జర్నలిస్ట్‌లందర్నీ పేరు పేరునా పరిచయం చేశాడు. అందరికీ నమస్కరించిన ఇందుప్రియ అందాన్ని చూస్తూ అడగాలనుకున్న ప్రశ్నలు మరచిపోయారు జర్నలిస్టులు.

శ్రీహర్ష పెద్దగా "హల్లో క్రాంతీ హౌ ఆర్ యూ! మీరెప్పు డొచ్చారిక్కడికి? నేను చూడనేలేదే ఏదైనా హిందీ పిక్చర్ షూటింగ్ వుందా?" అని ఎదురెళ్ళి క్రాంతిప్రియను రిసీవ్ చేసుకొని తన ప్రక్కన వున్న రెండో చెయిర్ చూపించి ప్రక్కన వున్న ఇందుప్రియను పరిచయం చేశాడు.

"ఇందుప్రియా! షి ఈజ్ మిస్ క్రాంతిప్రియ గ్రేట్ జర్నలిస్ట్ ఫ్రం నార్త్ యిండియా బట్ షి బిలాంగ్స్ టు సౌత్ ఇండియా!" అన్నాడు

మధ్యలో వచ్చి ఆకర్షణ తనవైపుకు త్రిప్పుకున్న క్రాంతి ప్రియవైపు గుర్రుగా చూస్తూ యింక తమ ఉనికి ఎవరూ గమనించరని మళ్ళీ కలుస్తాం సార్ అంటూ గౌతమ్‌వైపు చూశారు.

"ఒ.కె. ఉయ్ విల్ ఎరేంజ్ ఫర్ ఎ ప్రెస్ మీట్ ఎగైన్ ఆ రోజు వర్క్ దెబ్బ తినకూడదు కదా! అంటూ జర్నలిస్టుల కోసం తెప్పించిన చిన్న గిఫ్టుపాకెట్లు ఇందు ద్వారా వారందరికీ అందించాడు. అంతటితో ఆ కార్యక్రమం ముగిసింది.

క్రాంతి కొన్ని ప్రశ్నలు వేసింది ఇందును అన్నింటికీ ఎంతో అనుభవశాలిలా సమాధానాలిచ్చిన ఇందుప్రియను లోలోపల ఎంతో మెచ్చుకుంది క్రాంతి. శ్రీహర్షగారూ! మంచి స్నాప్ ఒకటి తీసుకుని ఇందుప్రియ ఫొటో, ఈ యింటర్వ్యూ పంపిస్తాను. ఆ తర్వాత నార్త్ ఇండియూస్ నిర్మాతలు ఇందుప్రియ కోసం ఎలా ఎగబడతారో చూడండి" అంది.

"చూడు తల్లీ! ముందు ఇందుప్రియను తెలుగులో నిలదొక్కుకో నివ్వు. ఆ తర్వాత హిందీ యితర భాషలు" అన్నాడు శ్రీహర్ష.

"అదేలాగండీ! ముందు యితర భాషల్లో గుర్తింపు పొందిన తర్వాతే మాతృభాషలో గుర్తింపు, గౌరవం లభిస్తాయి. "జననీ జన్మ భూమిశ్చ స్వర్గాదపి గరీయసీ" అని ఎంతగా అనుకున్నా పొరుగువాడు, మన గొప్పతనాన్ని గుర్తించిన తర్వాతగానీ మనవాళ్ళు గుర్తించరు" అంది క్రాంతి నవ్వుతూ

"పోనీ నా విషయంలో ముందు మాతృభాషలోనే గుర్తింపు పొందనివ్వండి ప్లీజ్" అంది ఇందుప్రియ.

"అరే నేను వద్దనటం లేదండీ! అది సాధారణంగా ఈ ఫీల్డులో జరగటంలేదన్న ఉదాహరణ చెప్పానంతే."

"ఐ విష్ యు ఆల్ ది బెస్ట్" అంటూ చనువుగా ఇందు చేయందు కొని షేక్‌హాండిచ్చి.

"వస్తానండీ, మళ్ళీ కలుస్తాను" అంటూ వెళ్ళిపోయింది క్రాంతి ప్రియ.

"షాట్ రెడీ సార్?" అంటూ వచ్చాడు అసిస్టెంట్ డైరక్టర్. ఆ రోజు సీన్సన్నీ అనుకున్నదానికంటే చాలా గొప్పగా వచ్చాయని గౌతమ్ శ్రీహర్షతో లంచ్ టైమ్‌లో అన్నప్పుడు

"రాకేం చేస్తాయి గౌతమ్! ఎంతైనా కొత్తమ్మాయి కనుక

చెప్పినట్లు వింటుంది. రొటీన్‌చేసే పాత హీరోయిన్స్‌తో నటించేటప్పుడు ప్రతిదీ మెకానికల్‌గా అనిపిస్తుంది. అదే క్రొత్త హీరోయిన్ అయితే ప్రతిదీ కొత్తగా, అద్భుతంగా అనిపిస్తుంది. ఒక్కమాటలో చెప్పా లంటే అది ఒక అపూర్వమైన అనుభూతి" అంటున్న శ్రీహర్షవైపు కొంటెగా చూస్తూ

"అవును సార్ అందమైన, అపూర్వమైన అనుభవాలన్నీ మీకే సొంతమవుతుంటాయి అదృష్టవంతులు" అన్నాడు.

అదేమాట యింకెవరైనా అయితే అనగలిగేవారుకాదేమో కానీ శ్రీహర్ష దగ్గిర ఎన్నో సంవత్సరాలుగా దనువున్న గౌతమ్ ఆ మాట అనడానికి వెనుకాడలేదు.

పెద్దగా నవ్వి గౌతమ్‌వైపు చూస్తూ లేచి సెట్లోకి వెళ్ళాడు శ్రీహర్ష.

* * *

గౌతమ్ డైరెక్టు చేస్తున్న పిక్చర్ పూర్తి కాకముందే ఇందుప్రియ శ్రీహర్ష ప్రక్కన మరో రెండు చిత్రాలలో బుక్ అయింది.

శ్రీహర్షతో మాట్లాడుతుంటే ఇందుకు గంటలు నిముషాలుగా గడిచి పోయేవి. ఎప్పుడూ నవ్వుతూ నవ్విస్తూ, సెట్లో అందరితో ఎంతో స్నేహంగా అభిమానంగా మసలే శ్రీహర్షలో ఒక ఉత్తమ నటుడినేకాక, ఒక మంచి మిత్రుడినికూడా చూడగలిగింది.

అయితే ఒక యిబ్బంది లేకపోలేదు. లొకేషన్స్‌లో నటిస్తున్నప్పుడు శ్రీహర్ష అవసరానికి మించి క్లోజ్‌గా వస్తున్నాడేమో! అనిపించినా గట్టిగా అభ్యంతరం చెప్పడం ఎలాగో అర్థంకాలేదు. నిజానికి మిగతా సమయాల్లో అతని ప్రవర్తన, ఎంతో సంస్కారవంతుడిలా కనిపించే అతని నడవడిక, చిత్రసీమలో నిలదొక్కుకోవాలంటే ఎలా వుండాలో అతనిచ్చే సలహాలు, అవన్నీ చూస్తూ అతన్ని ఏమీ అనలేకపోయేది ఇందుప్రియ.

ఇందుప్రియ నటించిన చిత్రం రిలీజ్ అయ్యింది. ఇందుప్రియ అదృష్టవంతురాలని మరోసారి నిరూపించుకుంది. బాక్సాఫీస్ బ్రద్దలుకొట్టే కలెక్షన్లతోపాటు నూతనతార ఇందుప్రియలో చక్కటి టాలెంట్ వుందని మొట్టమొదటి చిత్రంలోనే గుర్తించింది చిత్రపరిశ్రమ. వరుసగా అవకాశాలు వచ్చాయి. నారాయణరావు సలహామేరకు ఒక సెపరేట్ బిల్డింగ్‌లోకి షిఫ్టు అయింది ఇందు.

శ్రీహర్షతో నటిస్తున్న మరో చిత్రం షూటింగ్‌కోసం ఊటీ వెళ్ళాల్సి వచ్చింది. వేరే రెండు,మూడు పిక్చర్స్ భాగీఎత్తున అక్కడే జరుపుకుంటూ ఉండటంవల్ల అందరికీ వసతి పెద్ద ప్రాబ్లమ్‌గా తయారయింది. శ్రీహర్షకు తనకు తెలిసిన వారి గెస్టుహౌస్ ఎలాగో సాధించగలిగాడు. మిగతావారంతా చిన్న హోటళ్ళలో దొరికిన రూముల్లో ఎలాగో సర్దుకున్నారు.

షూటింగ్ విరామ సమయాల్లో "హోటల్ చాలా హోమ్లీగా వుంది" అంటున్న ఇందుప్రియతో

"మీరు అక్కడెందుకుండాలి? నేనున్నది చాలా పెద్ద గెస్టుహౌస్ వై డోంట్ యు షిఫ్ట్ దేర్? అని ఇందు సమాధానానికి ఎదురుచూడకుండా ప్రొడక్షన్ మేనేజర్‌ను పిలిచి ఇందుప్రియ సామాను గెస్ట్‌హౌస్‌కు మార్పించమని చెప్పాడు. ఇందుప్రియ అతనితో ఎందుకన్నా అని లోలోపలే బాధపడింది. హీరోగారి ఆజ్ఞమేరకు ఇందు సామాను షిఫ్టు చేశాడు ప్రొడక్షన్ మేనేజర్ నారాయణరావు.

○ ○ ○

షూటింగ్ పూర్తి చేసుకొని రూమ్‌కు చేరిన ఇందు హాయిగా చల్లటి నీళ్ళతో స్నానం చేసింది. వణుకు పుట్టినా ఆ చన్నీళ్ళ స్నానం ఇందు ప్రియకు ఎంతో ఇష్టం. ఒక్క చెంబు నీళ్ళు మీద పడేంతవరకే భయం. ఆ తర్వాత ఎంతసేపైనా ఎన్ని నీళ్ళయినా పోసుకోవచ్చు. అది చన్నీళ్ళలో వున్న సుఖం! చలికి తట్టుకోలేదని అమ్మని వద్దంది. వెంటవచ్చిన అసిస్టెంట్ చిన్న కుర్రవాడు, వాడు టవప్ టైములో తప్ప ఇతర సమయాలలో ప్రొడక్షన్ బోయస్‌తో మాట్లాడుతూ వాళ్ళతోనే ఉంటాడు. ఆడపిల్ల ఎవరైనా దొరికితే తనతోపాటు రూమ్‌లో ఉంచేసుకోవచ్చు అని ఆలోచిస్తూ స్నానం పూర్తి చేసిన ఇందు తెల్లటి చిన్నచిన్న పువ్వుల డిజైన్ ఉన్న కోటాచీర కట్టుకొని, జడ వేసుకొని అతి సాధారణమైన అలంకరణతో, ఆకుపచ్చ షాల్ భుజాల చుట్టూ కప్పుకొని, గెస్ట్‌హౌస్ ముందున్న తోటలోకి వచ్చింది, చేతిలో చిన్న ట్రాన్సిస్టర్‌తో

అక్కడనుంచి లోయలోకి వున్నట్లున్న యిళ్ళు, చెట్లూ వింత సోయగంతో కనిపిస్తున్నాయి. సంధ్యా సమయంలో ఆ వాతావరణం మనసును ఆహ్లాదపరుస్తూ మహ్మద్ రఫీ గొంతు నుంచి ట్రాన్సిస్టర్‌లో ధ్వనిస్తున్న ఆ రాగం, ఆ ప్రాంతాన్ని మరింత అందంగా అర్థవంతంగా చూపిస్తుంటే ప్రకృతి సౌందర్యాన్ని తనివితీరా చూస్తూ, రఫీ పాటలోని భావంలో లీనమైన ఇందు ఆలోచనలు అకస్మాత్తుగా కృష్ణవైపు సాగాయి. "మొదటి చిత్రంలో బుక్ అయిందని" వసుధ వ్రాస్తే కంగ్రాచ్యులేషన్స్ ప్రియా!" అంటూ టెలిగ్రామ్ ఇచ్చాడు కృష్ణ. విజయగర్వంతో నవ్వుకుంది ఇందు. తను వచ్చేటప్పుడు కృష్ణ చెప్పినవాటిలో ఏదీ జరగలేదు. అతను పూరికే తనను భయపెట్టాలని చూశాడు. తనలోని కళాపిపాసను గుర్తించలేదు అనుకుంది. ఆ తర్వాతకూడా పిక్చర్ రిలీజయి విజయవంతంగా నడుస్తుండగా కృష్ణ దగ్గరనుంచి సుదీర్ఘమైన లెటర్ వచ్చింది. చిత్రంలో తనకు నచ్చిన సన్నివేశాలగురించి, అప్రస్తుతమనిపించిన దృశ్యాలగురించి వివరంగా చక్కటి సమీక్ష వ్రాశాడు.

"అతని సమీక్ష చాలా కరెక్టు" అని వసుధ అంటే

"నువ్వు ఎప్పుడూ కృష్ణ పక్షపాతివే. తెలీకపోతేగా నువ్వు అతన్నే సమర్థిస్తావని నాకు తెలుసు" అని పంతానికి వసుధతో వాదించినా కృష్ణ వ్రాసిన పాయింట్స్ తనకూ ఎంతో నచ్చాయి.

"కృష్ణ" ఆ పేరు తలచుకుంటేనే మనస్సు ఏదో తెలీని పరవశంతో పల్లవిస్తుంది. అతని జ్ఞాపకమే, అతని తలపే ఇంత మధురంగా వుంటే అతనితోడి జీవితం మరెంత మధురమో!

ఛా! ఏవిటిది? తనకి వేళ ఏమైంది? ప్రొద్దున సెట్లోకూడా శ్రీహర్ష తనను కౌగిలిలోకి తీసుకున్నప్పుడు మనస్సు అనంతృప్తిగా మూలిగింది. తన జీవితాశయం ఏమిటి? అది మరచి తను ఇలా కృష్ణ మైకంలో పడిపోతుందేమిటి? అలా ఆలోచనల్లో పడి తన చుట్టూ చీకట్లు ముసురుకోవడం గమనించలేదు ఇందుప్రియ. తన మెడమీద వెచ్చటి ఆవిరి తగిలేసరికి ఉలిక్కిపడి తిరిగి చూసింది. తనకు అతి సమీపంగా నిలబడి, దాదాపు తనను ఆనుకొని ఉన్నట్లున్న శ్రీహర్షను చూసి ఓ అడుగు వెనక్కి వేసింది.

అటు ప్రక్కన గొయ్యిలా వుంది

"ఆ! పడిపోతావు ఇందుప్రియా!" అంటూ చేయి ముందుకు చాపి ఇందు నడుంమీద చేయివేసి, ముందుకు లాగాడు శ్రీహర్ష. ఆ ఊపుకు ఇందు శ్రీహర్ష గుండెలకు అతి దగ్గరగా వచ్చిపడింది. నెమ్మదిగా అతని చేయి విడిపించుకుంది.

"ఈ చీకటిలో ఈ తెల్లని చీరలో నువ్వెలా కనిపిస్తున్నావో తెలుసా? దివినుండి భువికి దిగివచ్చిన దేవకాంతలా వున్నావు ఇందూ!"

"ఇది రేపు మన పిక్చర్‌లో మీరు చెప్పబోయే డైలాగా?" ఎంత ఆపుకుందామనుకున్నా ఇందు మాటల్లో వ్యంగ్యం ధ్వనించింది.

అయినా తేలికగా నవ్వేస్తూ

"నాటీగర్ల్! ఎప్పుడూ సినిమా డైలాగ్సేనా? జీవితాన్ని అనుభవించడం నేర్చుకోవాలి డియర్" అంటూ ముందుకు వంగబోతున్న శ్రీహర్షను తప్పించుకొని గబగబా తన గదికి వెళ్ళి తలుపులు మూసుకుంది ఇందు. ఏమైంది? తను కృష్ణ మాటల్లో నిజం లేదని, తనను ఊరకే భయపెట్టాడని అనుకున్న మరుక్షణం తనకు అయిన అనుభవం తలచుకుంటే ఇందుకు అంత చలిలోనూ వొళ్ళంతా చెమటలు పట్టాయి. ఎంతో సంస్కారవంతుడూ, స్నేహితుడిలా కనిపించే శ్రీహర్ష ఇలా ప్రవర్తిస్తే ముందు ముందు ఎలాంటి వ్యక్తులను ఎదుర్కోవల్సి వస్తుంది? భారంగా నిట్టూరుస్తూ వెళ్ళి బెడ్‌మీద పడిపోయింది.

రాత్రి భోజనం తీసుకొచ్చిన అసిస్టెంట్ కుర్రవాడిని, ముందు గదిలో పడుకోమని బెడ్‌రూమ్‌లో రగ్గు కప్పుకొని పడుకున్నదన్నమాటే గానీ నిశ్చింతగా నిద్ర పట్టలేదు. మాటిమాటికీ శ్రీహర్ష ప్రవర్తన జ్ఞాపకం వచ్చి సిగ్గుతో మనసు చితికిపోయింది.

* * *

(ఇంకావుంది)

# Mukkavilli & Company, P.C.

## Certified Public Accountants

- Audits, Reviews & Compilations
- Financial Planning
- Tax Planning
- Minimizing Personal and Business Taxes
- Tax Return Preparation for Individuals, Partnerships and Corporations
- Computerized Accounting Services
- Small and Emerging Business Services

143-02 Laburnum Avenue
Flushing, New York 11355
(718) 358-4361

# CONVIENIENT ONE STOP SHOPPING

VISIT Sugar Tree Plaza-Oak Tree Rd. Edison, N. J.
& FIND EVERYTHING YOU NEED FOR YOUR TRAVEL TO INDIA.

## VIRANI JEWELER'S

WEDDING SETS • NECKLACES
BRACELETS • BANGLES •
CHAINS • RINGS • TOPS

24kt GOLD BARS, COINS,
BANGLES, KARAS & CHAINS

*All our products are fully guaranteed!*

548-4111

## Jesal Sari

LATEST IN FASHION
SARIS
PUNJABIS
MENS SUITING
30%-50% off
ON SELECTED ITEMS

548-4110

## EDISON APPLIANCES

House of 110/220 Volt Appliances

Digital Tape
Conversion Lab.
PAL-NTSC-SECAM
& Vice Versa
Special:$18.99
per Tape.

494-8040

DIRECTIONS: FROM N.J. TURNPIKE, RT 1&9 & RT 287 Go to Parkway, then get off on Exit 131 Right turn (Rt 27 South) > Traffic light, right turn > 1st light left>Pass Shop Rite traffic light, drive about ¼ mile on right side, SUGAR TREE PLAZA

1692 Oak Tree Road Edison, NJ

# శ్రీవెంకటేశ్వరుని పశ్చిమదేశయాత్ర

– పివిజి

తెల్లవారెను భూమిని తెరలాలగెను స్వామికి
పద్మావతీదేవి పలుకరించె పద్మనాభుని
బీబీనాంచారమ్మ లాలిపలుకు వినిపించె.
భక్తులందరు చేరి భక్తిప్రపత్తితో
తనకోసమిచ్చిన ఎర్రరేగడి నేలపై
భూమిపూజచేసి నైవేద్యమర్పించి
భవనమొకటి కట్టి సువర్ణకిరీటమిచ్చి
నిత్యపూజ చేయ సత్యప్రమాణముచేసి
సన్మానమిత్తురని మరచిపోయినస్వామి
శ్రీవెంకటేశ్వరుడు నిదురలేచెను వెంటనే.

భూదేవి చూపుల అదుపుఆజ్ఞలకొంగి
పరివారమందరు ఆడించిరాస్వామి
పరిమళస్నానముల పన్నీరుతొటల
సరికొత్త వస్త్రములు జలతారు అంచులు
పద్మభూషణములు రత్నకిరీటములు
శ్రీదేవి మెప్పుల సంతృప్తి నిండ
ఏడుకొండలస్వామి వేడుకతాధరియించె

గరుత్మంతుడుతెచ్చె నిరుడుకట్టిన పల్లకి
జయవిజయులు పట్టిరి శుభపతాకములు
నారద తుంబురులు మీటిరి వీణాతంత్రులు
సప్తస్వరములు స్వరమేళములుకట్టె
భూలోకయాత్రకు భూదేవి భర్త
ముందడుగువేసెను శ్రీదేవినాథుడు.

పద్మావతీదేవి అణకువతోపలికె
ఆధునిక యుగమిది అమెరికాఖండమిది
పాతకాలపు గుళ్లు చీకటి గుహలు
పనికిరావని మీరు గట్టిగా చెప్పండి.
ఉద్యాలమేడలు అందాల అంతస్థులు
విశ్వకర్మను పిలిచి కట్టించమనండి.

బీబీనాంచారమ్మ ముందడుగువేసి
నూనెలదీపాలు సాంబ్రాణిపొగలు
కొబ్బరిచిప్పలగోల అరటిపండు కొసరు
ఎలర్జీలకు కారణం ఆరోగ్యానికి భంగం
ఖచ్చితముగ చెప్పండి సభ్యమయిన తెలుగులో

శ్రీదేవి ధైర్యంతో స్వామిపక్కకు నడచి
రహస్యముగ చెప్పింది తనభర్త చెవిన
ఈఊళ్ల దేవుళ్లకి మనదాన్లో గుళ్లు
అనవసరమని చెప్పండి మొహమాటమొద్దు
మీఎడమపక్కనే నాఎపార్టుమెంటు

స్వార్థపరులు నరులు భక్తులైననేమి
తమసౌకర్యమె ముందు కల్పించుకుందురు
మీకంటె ముందెవరు వరుసలోవారు
నారదుడు వినిపించె వాణ్ణిపై తనమాట

గరుత్మంతుడు వారి తనమాట వినిపించె
నల్లరాతి మూర్తి మీకెంత నప్పదు
చలువరాళ్లు గలవు తెల్లటిస్ఫటికాలు
పారదర్శక ఘనపదార్థములు కలవు
డ్యూపాంటునైలాను స్టెయిన్లెస్ స్టీలు
సిరామిక నునుపులు ప్లాటినం మెరుపులు
విద్యుత్కాంతుల హాలోగ్రాములు
నేనునాకళ్లతో స్వయంగా చూశాను
పరుగెత్తుకొచ్చింది బీబీనాంచారమ్మ
ఊకొట్టి విన్నారు మేము చెప్పినవన్నీ
బెల్లంకొట్టినరాయిలా కూర్చోకండి
నోరువిప్పి చెప్పి ధైర్యముగ అడగండి
చీకటి గుళ్లలోకి నేనురాను మాయిష్టం
పాలసంద్రము వదలి ఏడుకొండలకొచ్చి
పడినకష్టములన్నీ మరచిపోకండి
తర్కణా వితర్కణములు తిరుమలేశునిగుచ్చె

జయవిజయులు కదలిరి జయజయధ్వానముల
పల్లకీలేచెను పరిమళము వ్యాపించె
చిరునవ్వు ముఖమున చిందెను స్వామికి
భూదేవి బుగ్గన చిటికవేసి పట్టె
శ్రీదేవి కళ్లలో కనుగీటి చూసె
సరికొత్త కండువా మెడను సరిదిద్దె.

అమెరికా ఆంధ్రుల అభిమానమెరిగి
ఈ బంగళా అయిన బాగుండునేమొ
సుఖమయిన వెకేషనొకటయిన గడుపనని
కనుమూసి తలపోసె కరుణార్ద్రహృదయుడు

కలియుగపు కష్టాలు కలివచ్చి తీర్చునని
విష్ణువిచ్చిన మాట మనసులో మెదిలింది
ఏడుకొండలస్వామికి మరొకపేరొచ్చింది
తెల్లదొరపు విడిదిలో ఎర్రమలయప్రభువు

ఆదిదేవుని భాషలు తర్జుమాచేశారు
నరలోకభాషలో భజనలు పూజలు
నారాయణమంత్రం సహస్రనామం
మోహనరాగం వేణువుల మేళం
వెంకటేశునికిచ్చె మధుర సుస్వాగతం.

Authentic

South Indian Cuisine

35-66 73rd Street
Jackson Heights, N.Y. 11372
(718) 478-8822

UDUPI

UTHAPPAM DOSAI UPPUMA POORI IDLI

---

Authentic

North Indian Cuisine

72-23 37th Avenue
Jackson Heights, New York
(718) 424- 2299

UDUPI

EXPRESS



**"There is no equal to these in all the worlds to captivate people — charity, friendship, compassion towards beings and sweet words."**

**—Subhashita**

MADRAS WOODLANDS

Management Welcomes

# ALL OF YOU.

AUTHENTIC SOUTH INDIAN CUISINE
WITH DELICIOUS VEGETABLE SPECIALITIES
OPEN 7 DAYS - CREDIT CARDS ACCEPTED

FOR RESERVATIONS CALL: (212) 759-2440/1

208 E 49th Street (Between 1st & 2nd Ave.)
New York, NY. (Near U.N.)

తెలుగు కళాసమితి (న్యూజెర్సీ) చిన్నకథల పోటీలో రెండవ బహుమతి

రు. 400/- లు గెలుచుకున్న రచన.



# తనది కాని నీతి

— రేణుక

"నిజాయితీ దేశంలో ఎక్కడా కనిపించడం లేదు" అన్నాడు పేపరులోంచి ముఖంపైకి ఎత్తి వీరాస్వామి.

"ఏమిటి విశేషం?" అన్నాను ఎదురుగా కూర్చున్న నేను.

"చూశారా? పశుగ్రాస ఉత్పాదక యంత్రాలపై దిగుమతి సుంకం మూడున్నర కోట్లు నాయకులు స్వాహా చేసారట"

"అక్రమ సంపాదన జపానులో లేదా? అమెరికాలో లేదా? మొన్ననే కదా జపాను ప్రధాన మంత్రి ఎంత తిన్నాడో బయట పడింది. ఇది గ్లోబల్ ఫినామినన్! అంతర్జాతీయంగా జరుగుతున్నదే! కర్నల్ నార్త్‌కు శిక్ష పడలేదా?"

"అదే నేను చెప్పేది. ముందు రాజకీయ నాయకులలో నిజాయితీ కావాలి. మంత్రులు చేతులు చాస్తే బంట్రోతు చాచడా?"

"అది నిజమే!" అన్నాను నేను.

"కాని నేడు ఏం జరుగుతోంది? మన డబ్బు మన దేశం డబ్బు స్విస్ బేంకులలో వేస్తున్నారు. ఆ వేసిన వాళ్ళు ఎవరో ఎంత వేసారో ఇంచుమించుగ ఈ పేపర్లు చెపుతూనే వున్నాయి. పోనీ అది అలా వుంచండి. ఆ బోఫోర్స్ డీల్ వెస్ట్ జర్మనీ జలాంతర్గాముల సంగతేమిటి? స్వార్థంతో దేశాన్ని మన నాయకులు అమ్మేస్తున్నారా?"

"మనది ప్రజాస్వామ్యం అన్నది మరచి పోతున్నారు" అన్నాను నేను కొంచెం బాధగానే. "నాయకులనని ప్రయోజనం ఏమిటి? ప్రజలు ఎన్నుకున్న నాయకులేగా వాళ్ళు. నిజాయితీలేని ప్రజలకు నిజాయితీ వున్న నాయ కులు ఎక్కడ నుండి వస్తారు? ఓటును అమ్ముకునే ప్రజలకు దేశాన్ని నంజుకునే నాయకులు. అందుకే ముందు ప్రజలలో నిజాయితీ రావాలి"

"ప్రజలు నిజాయితీగా వున్నారు" అన్నాడు వీరా స్వామి. "ఇంకా మనలాంటి నిజాయితీ పరులు వుండబట్టే దేశం ఈ మాత్రంగానైనా వుంది!"

అంతలోనే రైలు విజయవాడ స్టేషనులో ఆగింది. పేపరు మడత పెట్టి అక్కడ పడేసి లేచాడు వీరాస్వామి.

ప్లాట్ ఫారమ్ జనంతో కిటకిటలాడి పోతోంది. ఆ జనాన్ని చూస్తే జనాభా సమస్య దేశంలో ఎంత తీవ్రంగా వుందో తెలుస్తుంది. ఈ సమస్యను మన నాయకులు పరిష్కరిస్తే గాని దేశానికి భవిష్యత్తు లేదన్న ఆలోచన రాగానే ఏదో భయం వేసింది నాకు.

వీరాస్వామి రైలు దిగి సీసా నిండా నీరు పట్టి తెచ్చాడు. అది భార్యకు అందించి ఫలహారశాల దగ్గరికి వెళ్ళాడు.

ఆ స్టాల్ దగ్గర పెద్ద రద్దీ. తొడ తొక్కిసలాగావుంది. ఆ జనంలో దూరాడు వీరాస్వామి. కొద్ది సేపటిలో దొప్పల్లో ఇడ్లీ, వడ ఆకుతో కంపార్టుమెంటు దగ్గరకు వచ్చాడు. బయట నుండే ఆ ఆకును భార్య చేతిలో పెట్టాడు.

హడావుడిగా తిరిగి పరుగెత్తాడు. పుస్తకాల స్టాలు దగ్గరకు వెళ్ళాడు. అక్కడ ఏవేవో తెలుగు పత్రికలు కొని తెచ్చాడు. అతడు కొన్నవి చూస్తే దేశంలో పత్రికలు చదివేవాళ్ళ సంఖ్య ఎంత పెరిగిందో తెలుస్తుంది. చదువే జ్ఞానం. జ్ఞానం మార్గమే మానవ ప్రగతికి మార్గం అని పించగానే నాకు వేదసూక్తి 'శాశ్వత పంథా అయనాయ విద్యతే' గుర్తుకు వచ్చింది.

ఆ పుస్తకాలు అన్నీ తొందరగా వీరాస్వామి కిటికీలోంచి భార్య దగ్గరికి పడేసాడు. ఇంకా హడావుడిగా మళ్ళీ పరుగెత్తాడు. ఎందుకు ఇలా పరుగెత్తాడా అని చూస్తు న్నాను నేను. వీరాస్వామి ఫలహార శాల దగ్గరకు వెళ్ళాడు.

"నాకు చిల్లరే ఇచ్చావు" అన్నాడు వీరాస్వామి ఆ శాల వాడితో "అయిదు రూపాయిలు ఇవ్వలేదు"

"నేను ఇచ్చేసాను" అన్నాను అతడు.

"దబాయించకు. తీసుకుని నేను మళ్ళీ వచ్చానం టావా? బోడి అయిదు రూపాయిల కోసం! నిజాయితీ వుండాలి. నా అయిదు నాకు ఇచ్చేయ్యి" వీరాస్వామి అరచాడు.

గొడవ ప్రారంభమయింది. దానితో అందరూ అక్కడ పోగయ్యారు. నేను వెళ్ళాను.

"ఇవ్వకపోతే అప్పుడే అడిగి

తీసుకోవాలి. ఇప్పుడు వచ్చి నాకు అయిదు రావాలంటే ఎలా?" అంటూ స్టాల్ యజమాని అక్కడ పోగువడ్డ జనం కేసి చూశాడు. "చూడండి! ఇంకొకడు వచ్చి నాకు ఏభై రావాలంటే? ఇలా దబాయించిన వాళ్ళకి ఇస్తుంటే నా స్టాల్ మూసేసు కోవాలి"

"అయితే నేను అబద్ధ మాడానంటావా? నాకు నిజాయితీ లేదనుకుంటున్నావా" అంటూ వీరాస్వామి తన నిజాయితీని రుజువు చేశాడు. జేబులోంచి అయిదు వంద నోట్లు, మూడు పది నోట్లు విసురుగా తీసి ముందు కొచ్చాడు.

"నా జేబులో అయిదు వంధ నోట్లు అయిదు పది నోట్లు వున్నాయి. ఇక్కడ టిఫెను తీసుకుని పది ఇచ్చాను. పుస్తకాలు పది రూపాయలని కొన్నాను. అక్కడే చూశాను. అయిదు రూపాయలు తక్కువ వున్నట్టు చూసుకో!"

నాకూ అక్కడ వాళ్ళకూ వీరాస్వామి చెప్పింది నిజం అనిపించింది. అయిదు రూపాయల కోసం అబద్ధం ఆడేవాడిలా లేదు. అయిదు రూపాయలు నిజంగా పోయిన వాడిలానే విలవిలలాడుతున్నాడు. అక్కడ చేరిన వాళ్ళలో ఒక పెద్ద స్టాల్ వాడిని అయిదు రూపాయలు వీరాస్వామికి ఇచ్చేయమని తీర్పు ఇచ్చాడు.

ఆ స్టాల్ వాడు లబోదిబో అన్నాడు. "అది అన్యాయం. నేను ఇవ్వను" అంటూ మొండిగా కూర్చున్నాడు.

"దొక్క చీరేస్తా! ఎవరనుకుంటు న్నావో, ముందు అయిదు ఇవ్వు" అంటూ వీరాస్వామి ముందుకు దూకాడు. నేను అడ్డుపడకపోతే అతడు ఆ స్టాల్ వాడి కాలరు పట్టుకునేవాడే. తరువాత ఏం జరుగునో!

వాగ్యుద్ధం తారస్థాయి చేరేసరికి రైలు బయలుదేరే గంట కొట్టాడు. గార్డు పచ్చ జండా ఊపాడు. నేను నా కంపార్టుమెంటుకు వచ్చేశాను. తరువాత వీరాస్వామి పి.టి.ఉషలా పరుగెట్టి హాప్ స్టెప్ అండ్ జంప్‌లు చేసి రైలులో పడ్డాడు.

"దొంగ వెధవ" అన్నాడు తన సీటు లో కూర్చుంటూ వీరాస్వామి. అతడు కోపంతో ఊగిపోతున్నాడు. "రైలు కదిలింది కనుక బతికి పోయాడు."

'ఎక్కడ చూసినా అవినీతే!' అని పించింది నాకు. ఏలూరు స్టేషన్‌లో కాఫీలు ఇచ్చిన కుర్రాడు నాకు అయిదు రూపాయలు ఇదిగో ఇస్తానంటూ మాయమయింది గుర్తుకు వచ్చింది. ఇక రైల్వే స్టేషన్లలో, బస్సుల్లో తిరిగి రావలసిన చిల్లర సంగతి అందరికీ తెలి సిందే. 'ఆఫీసుకు వెళ్ళినందుకు జీతం తీసుకుంటారు. పని చేయడానికి బాహా టంగా లంచం తీసుకుంటారు. ఇవి



కలం పేరు: రేణుక
పేరు: డి.శకుంతల

పుట్టింది రాజమండ్రి. పెరిగింది, జీవితం చూసింది ఎన్నెన్నో చోట్ల. ప్రస్తుతం శ్రీవారి ఉద్యోగం మూలంగా వున్నది విజయవాడలో ఇద్దరు కొడుకుల్లో ఒకడు ఐ.ఎ.ఎస్., రెండవ వాడు కంప్యూటరు ఇంజనీరింగ్‌లో కళాప్రపూర్ణగా కేంద్ర ప్రభుత్వంలో క్లాసు వన్ ఆఫీసరు. గృహిణిగా ఎంతో గర్వపడుతుంటాను. ఇమిటేషన్ కథలు కోకొల్లలుగా వస్తున్న రోజుల్లో ఏదో వ్రాయాలన్న తపనే నా ఈ కథకు నాంది. నా కథకు రెండవ బహుమతి లభించడం నా గొప్ప అనుకోను. బహుమతి అందించిన 'ఆంధ్రజ్యోతి' సంపాదకవర్గానిదే ఈ ఘనత అని చెపుతూ వారికి అభినందనలు చెప్పుకుంటున్నాను.

— రేణుక

రోజులు!' అనుకున్నాను నేను.

** ** **

వీరాస్వామి పుస్తకాలు తిరగేస్తు న్నాడు. వాటిమీద అతడి దృష్టి లేదు. అయిదు రూపాయలు పోగొట్టుకున్నా నన్నది అతడిని బాగా కలవరపెట్టినట్టు ంది. అతడి వాలకం చూసి అతడి భార్య కూడా మాట్లాడకుండా కూర్చుంది. నేనూ ఏదో పుస్తకం తిర గేస్తున్నాను.

"టిఫిన్ తిందామా?" భార్యను అడిగాడు వీరాస్వామి.

"మీరు ఎప్పుడు అడుగుతారా అని ఎదురుచూస్తున్నాను" అంటూ ఆమె ఆ టిఫిన్ వున్న ఆకును తన చేతిలోకి తీసుకుంది.

అప్పుడు వాళ్ళిద్దరి కళ్ళూ ఒక్క సారి ఆ ఆకు తీసిన చోటుపై కేంద్రీక రించాయి. అక్కడ వుంది అయిదు రూపాయల కాగితం!

ఒక్క క్షణం ఆగకుండా వీరాస్వామి దానిని తీసి జేబులో పెట్టుకున్నాడు. అది నేను చూడలేదనుకున్నాడు. టిఫిన్ తినడం ప్రారంభించాడు.

అయిదు రూపాయలు పోయిందను కుని వీరాస్వామి చేసిన గందరగోళం నాకు గుర్తుకు వచ్చింది. అందరూ ఆ స్టాలువాడిని తిట్టారు.

అప్పుడు అసలు ఏం జరిగిందో నేను ఊహించుకోగలిగాను. తొంద రలో టిఫిన్ ఆకు క్రింద వున్న అయిదు రూపాయల కాగితం అతడు భార్య చేతిలో పెట్టాడు. అయిదు రూపాయలు జేబులో కనుపించకపోయే సరికి స్టాలువాడిపైకి పోట్లాటకు వెళ్ళాడు. సరే! ఇది అతని పొరపాటే అనుకుందాం! మరిప్పుడు అది కనిపిం చింది. నదీచప్పుడూ లేకుండా జేబులో పెట్టు కున్నాడు. ఇదేనా నిజాయితీ? కాని ఈ వీరాస్వామికి నాయకులు నిజా యితీగా వుండాలా?

అతిచిన్న విషయం. ఇందులో తన కళ్ళు కప్పడానికి వీరాస్వామి ప్రయత్నిం చాడు. మన కళ్ళు మన నాయకులు కప్పుతున్నారని గోల చేస్తున్నాడు. ఎవడి తప్పు వాడు తెలుసుకోవాలి. అప్పుడే మనిషి అవుతాడు. ఈ వీరాస్వామి తాను చేసిన తప్పు ఒప్పుకుంటాడా అన్న ప్రశ్న నాకు ఎదురైంది.

ఈ వీరాస్వాములేనా మన దేశ ప్రజలు! వీళ్ళకు వీళ్ళ తప్పులు తెలి యవా? బురదలో పొరలాడుతూ పన్నీరు వాసన కావాలంటే ఎలా? ఈ ప్రశ్నలకు సమాధానం నాకు తోచ లేదు. అంతలోనే వీరాస్వామి టిఫిన్ తిన్న ఆకును బయటపడేశాడు.

అప్పుడు వీరాస్వామి మాటలు నా చెవులో పడ్డాయి.

"దొంగ వెధవ! నిజాయితీ లేని వెధవ! అయిదు రూపాయలు నోటు కాజేస్తాడా?"

సిల్లీ!

ఇంగ్లీషు నవలా రచయిత్రి 'మేరీ సికెల్లీ'ని ఒక స్నేహితుడిలా అడిగాడు.

"ఇంత వయసొచ్చినా మీరు భర్తని కోరుకోకపోవడంలో అంతర్యమేదైనా వుందా?"

"నాకిప్పటికే ముగ్గురు భర్తలున్నారు...

మొదటిగా మా టామీ ప్రొద్దున్నే లేచి గోల చేస్తుంది....

రెండోది నా చిలుక పొద్దస్తమానం నాతోటే వుంటుంది.

మూడోది నా పిల్లి. బాగా పొద్దుపోయాకే దానికి ఇల్లు గుర్తుకొస్తుంది....

ఇంకా వేనికండీ నాకు భర్త-" అంటూ కొట్టిపారేసింది.

# నిజం

ఎవరో వీధి తలుపు తట్టేరు. 'వస్తున్నా' అంటూ వెళ్ళి తలుపు తీశాను. ఎదురుగా వయసు మళ్ళిన వృద్ధుడు నిలుచున్నాడు.

ఒక్క క్షణం విచిత్రంగా ఆ వ్యక్తిని చూశాను.

"ఎవరు కావాలండీ?" అని ప్రశ్నించాను.

ఆయన తటపటాయించాడు. నా వైపు చూస్తూనే సంశయంగా ప్రశ్నించాడు.

"రఘురాం వుండేది ఇక్కడేనా బాబూ" అంటూ.

పరిస్థితిని కొంత గ్రహించగలిగాను.

"అవునండీ, అతనితో ఏమైనా పనుందా?" అడిగాను.

"మాట్లాడవలసి వుంది. ఒకసారి పిలుస్తావా?" అన్నాడు.

"లేడండీ. ఊళ్ళో లేడు. ఏమైనా ముఖ్య విషయమైతే నాతో చెప్పండి. రాగానే చెబుతాను" అన్నాను.

ఆయన ముఖంలో నిరాశ తాండవించింది.

"ఊళ్ళో లేడా! ఎప్పుడొస్తాడో తెలుసునా?"

"చెప్పలేనండీ. వాళ్ళ ఊరు రమ్మని ఉత్తరం వచ్చింది. వెంటనే బయల్దేరి వెళ్ళిపోయాడు. బహుశా ఒక వారం రోజులు వుంటాడనుకొంటాను" అన్నాను.

"అయ్యో, ఇప్పుడెలా?" అనుకొన్నాడు.

"ఇంతకీ మీరెవరండీ! ఎందుకొచ్చారో చెప్పలేదు" అన్నాను.

ఆయన నన్ను పరిశీలనగా చూశాడు.

"నువ్వు రఘురామ్ స్నేహితుడివా బాబూ" అన్నాడు.

"కాదండీ. దూరపు చుట్టాన్ని. వరసకు తమ్ముడ్నవుతాను. ఈ ఊరు ఎప్పుడూ రాలేదు. అన్నయ్య రమ్మని అంటుండేవాడు. ఇప్పుడు వీలు కుదిరింది. వచ్చాను" అన్నాను.

"అలాగా బాబూ, నా పేరు రామయ్య. మా అమ్మాయి సుధ, రఘురాం మంచి స్నేహితులు" అంటూ ఆగిపోయాడు.

"సుధా! ఆ పేరు అన్నయ్య చెప్పగా విన్నాను" అన్నాను.

ఆయన ముఖంలో ఒక సంతోష రేఖ కన్పించింది.

"నీకూ చెప్పాడా! అంతేలే. ఆత్మీయులకు కాకపోతే మరెవ్వరికి చెప్పుకొంటాడు. సుధను ఇష్టపడినట్లు, పెళ్ళి చేసుకోబోతున్నట్టు కూడా చెప్పాడా?" అడిగాడు.

నేను మౌనం వహించాను.

"బాబూ, సుధ నాకు ఒక్కగానొక్క కూతురు. నా ప్రాణంతో సమానం. నా పేదరికం ఆమె నీడను కూడా పడకుండా పెంచుకొచ్చాను. ఉన్నంతలో లోటు చెయ్యలేదు. చదివించాను. కాని, ఆ చదువే దాని జీవితానికి పరీక్ష తెచ్చిపెట్టింది."

"ఏమైంది, ఏం జరిగింది?" ఆత్రుతగా అడిగాను.

"ఏం చెప్పను బాబూ, వయసులో వున్న పిల్ల. కాలేజీ చదువులు వెలగబెడుతూ ప్రేమలో పడింది. రఘురాం తనను పెళ్ళి చేసుకొంటాడని, అతన్ని ప్రేమిస్తున్నానని నాతో చెప్పింది. నాకు ఇటువంటి వ్యవహారాలు నచ్చవు. ఈ ప్రేమల మీద నమ్మకమూ లేదు."

"ఎందువల్ల నంటారు?" అడిగాను.

24వ పేజీలో

నిజం -. ముగింపు

"వయసు వేడిలో బాధ్యతలు మరచి కల్పించుకునే అందమైన కలలు బాబూ ఇవన్నీ. జీవితంలో ఎన్నడూ కూడా తాత్కాలిక ఆవేశాలకు లోను కాకూడదు. ఇది నా అభిప్రాయం" అంటూ ఆగాడు.

"బాగా చెప్పారు. నాకూ ఈ ప్రేమ వ్యవహారాలు నచ్చవు. అదే రఘురాంతో చాలా సార్లు అంటుండే వాడ్ని" అన్నాను.

"రఘురాం ఎటువంటివాడు బాబూ!"

"మంచివాడే. కాని, బలహీనతలున్నవాడు."

"ఇతరుల జీవితాలతో ఆడుకోని వ్యక్తి ఐతే చాలు. ఈ రోజుల్లో అనేక బలహీనతలు మనుషులను పట్టి ఆడిస్తున్నాయి. మనం కాదన్నా కూడా ఆ ప్రలోభానికి దాసులవుతున్నది యువతరం."

"అబ్బే, మా రఘురాంకి ఎటువంటి చెడు అల వాట్లు లేవండి. కాఫీ, టీలు లాటివి త్రాగడు. సిగరెట్, మద్యం అనే దురలవాట్లు లేవు."

"మంచిది బాబూ, రఘురాం గురించి అమ్మాయి చెప్పింది.ఎంతో మంచివాడు, సహృదయుడు అని. కాని అతని అభిప్రాయం ఏమిటో కూడా తెలియాలిగా."

"మీరు అడిగారు కనుక చెబుతున్నాను. రఘురాం నిజంగా మంచివాడు. ఎంత మంచివాడో చెప్ప మంటారా, ఏ ఆడపిల్ల కనిపించినా ప్రేమిస్తున్నానని వెంటబడతాడు. రఘురాం మాటల్లో రాణి, స్వప్న, దేవి, శాంతి, ఇంకా ఎన్నో పేర్లు చెప్పాడు. వాటిలో సుధ పేరు కూడా వుంది. వీరందరి మీద కూడా రఘురాంకి చాలా ప్రేమ."

"బాబూ, నువ్వనేది...?" ఆశ్చర్యంగా, ఆందోళనతో అడిగాడు.

"అవునండీ. రఘురాం మంచివాడే. కాని, స్త్రీ బలహీనత వుంది. ఆడపిల్లల్ని ప్రేమ పేరు చెప్పి మోసం చేస్తాడు. ఇంకా చెప్పాలంటే అది మోసం కాదంటాడు. వాళ్ళందర్నీ కూడా నిజంగా ప్రేమిస్తున్నా నంటాడు. ఇదీ అతని మనస్తత్వం."

ముసలాయన క్షణం నిగ్రహించుకున్నాడు.

"నువ్వు పొరపాటు పడివుండవచ్చు బాబూ. రఘురాం మా అమ్మాయిని పెళ్ళిచేసుకుంటానని మాట ఇచ్చాడు. సుధ నమ్మకంగా చెప్పింది."

"కావచ్చును. కాని, మీరు మరొక సత్యం కూడా గ్రహించాలి. రఘురాం... అదే మా అన్నయ్యకు పెళ్ళి జరిగింది. అంతే కాదు. ఇద్దరు పిల్లలు కూడా. ప్రస్తుతం వారి కోసమే ఊరు వెళ్ళాడు."

ఆయన నిశ్చేష్టుడయ్యాడు. కళ్ళల్లో నీరు.

"బాబూ, నువ్వు... నువ్వు చెప్పేది నిజమేనా?"

నేను మాట్లాడలేకపోయాను. కాని తప్పదు.

"మీ ముఖం చూస్తూ అబద్ధం చెప్పలేను" అన్నాను.

"మంచిది బాబూ! వస్తా."

భారంగా అడుగులు వేసుకుంటూ వెళ్ళిపోతున్న ఆ వ్యక్తిని చూస్తే నాకు గుండె తరుక్కుపోయింది. ఆడ పిల్లను కన్న తండ్రి! ఈ శిక్ష తప్పదు.

కాని, ఆ ముసలాయనకు తెలియని నిజాలు కొన్ని వున్నాయి. ఆయన ఎవరికోసమైతే వచ్చాడో, ఆ రఘు రాం నేనేనని, పెద్ద కట్నంతో నిశ్చయమైన సంబంధం చేసుకోవడం కోసం, ప్రేమించిన పేదపిల్లకు అన్యాయం చేస్తున్నాననే విషయం రహస్యంగానే వుండిపోయింది.

●

జి.పద్మినీ ప్రసాద్

## మార్పు జగతి తీర్పు

(షెల్లీ 'మ్యూటబిలిటీ' కవితకు స్వేచ్ఛానువాదం)

సుగంధాలు ప్రసరించే పచ్చని పువ్వు
మరువాటికి మమత వీడి మాయును నవ్వు
కలిమి ఎపుడు కలకాలం నిలకడగా నిలువదని
కాలంలో ఆవిరిగా కరిగినపుడు తెలియును
అనుక్షణం ఆశతోటి గడిపే ఈ జీవితాలు
అమవాసపు నిశీథిలో అంబరాన తటిల్లతలు
ఆనందపు అర్ణవం అరచేతిలో స్వర్గం
ప్రేమ తొలగిపోగానే యథావిధిగా నరకం
సౌశీల్యం సౌహార్ద్రం చెరగని సిరులు
బ్రతుకుల వైతరిణికి బంగారపు వంతెనలు
వియత్తులో వినీలాలు విరిసినన్ని వీళ్ళు
విరులన్ని రంగులతో విరాజిల్లినన్నాళ్ళు
ప్రకృతిలో ఈ మర్త్యుడు పరవశించి పాపం
కనిపించక ఈ కాలం కరిగినంత కాలం
కలలు కనుచు విహరించును
ఊహలతో చెలిమి చేసి, వైహాయస వీథులందు
నిద్రవీడి నిజము గాంచ నింగికి నేలకు దూరం
కలలకు వాస్తవికతకు కనురెప్పలె అడ్డం

—డాక్టర్ జంధ్యాల సుమన్‌బాబు

## చీకటి

నే ముందు వెళ్తున్నానా
ఆ మాత్రం గౌరవం ఉండొద్దా దానికి
షోకిల్లాది అదెంత వెల్తురైతే మాత్రం

స్వప్నం ఎక్కడ స్పర్శిస్తుందనే
మినిమం జ్ఞానవూ లేద్దానికి
బతికి చెడినదాన్ని గామోసు దారిచ్చాను

ఎవరు మాత్రం ఏం చెదుక్కుంటారు
పెంజీమూతంలో భూతాన్ని గాక
అధోలోక రహస్య లాలసాంకురాల్ని తప్ప
అసలలా రావచ్చా చెప్పా పెట్టక
స్వప్నాల్ని నాట్లూనే సన్నని సమయంలోకి
ఉద్విగ్న నగ్నదేహినిని బట్టలూడదీసినటులు

—'మో'





and no investment opportunities such as these, for NRIs.

Bank of Baroda offers you various investment opportunities with HIGH RETURNS and SECURITY.

**FCNR Accounts**

1. Deposit can be kept in currency of your choice i.e. US $, UK £, DM, Jap ¥
2. Deposit will be free from fluctuations in the rate of exchange.

**NRE Accounts**

1. Interest rate up to 13% p.a. for deposits depending upon the period of deposit.
2. Various schemes available to suit individual needs.

• *Loan/Overdraft facility can be availed of • Tax benefits available • No ceiling on investment amount • Deposit/Interest fully repatriable.

Bank of Baroda also offers portfolio management services to enable NRI's to make investments in India.

For further details please contact:
**Bank of Baroda**
(A Government of India Undertaking)
1, Park Avenue, New York, N.Y. 10016 U.S.A. Tel. No. 212-578-4550

(*subject to RBI regulations)

# LIFE INSURANCE EXPENSE OR INVESTMENT ?

BY

DAMA VENKAIAH*

Is premium paid for life insurance an Expense or Investment ? Term insurance is expense in most cases. Less than 1% of all Term policies result in death claims; all others end either being dropped or converted to cash value insurances.

Term insurance premimus are very low to start with but increase yearly or every five or ten years and has NO cash value at any stage. Total premiums, if policy is kept till 65 or terminates at age 70, are often more than many life polices.

Life insurance premiums remain level or drop to Zero after 8-10 years or reduce gradually to zero in 16-18 years by increasing dividends. Decision to pay all along or only some years need not be made at the time of buying. Most important aspect is cash value build-up that increases steadily and becomes more than total payment in about 8 years. Rate of return on premium payment works out to over 7½% compounded annually.

Study of the following table of comparitive values(for male age 35) can lead the reader to the proper conclusion.

MALE AGE 35 100,000 INSURANCE

| | TERM INSURANCE | | LIFE INSURANCE | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| | | | SHORT PAY 10YRS | | | FULL PAY ALL ALONG | | |
| YRLY | $177 to 1611 | | $1351 Level for 10YRS | | | $1351 all along | | |
| | PREMIUM | | | | | | | |
| YEARS (1) | YRLY (2) | Total (3) | Total premium (4) | Cash value (5) | Insurance (6) | Total premium (7) | Cash value (8) | Insurance (9) |
| 1 | 177 | 177 | 1351 | 0 | 100000 | 1351 | 0 | 100000 |
| 10 | 242 | 2012 | 13510 | 15600 | 110000 | 13510 | 15600 | 114000 |
| 20 | 475 | 5512 | 13510 | 35300 | 107000 | 27020 | 59500 | 159000 |
| 30(65) | 1611 | 15247 | 13510 | 81200 | 153000 | 40530 | 159500 | 283000 |
| 35(70) | 2771 | 26733 | 13510 | 124000 | 200000 | 47285 | 259000 | 390000 |
| | Terminates @ 70 | | Continues till death or age 100 | | | | | |

At age 65, now 35 year old, may have the following results based upon what is bought.

| | Total payment | Cash value | Insurance |
|---|---|---|---|
| Term | 15247 | 0 | 100,000 drops at 70 |
| Whole life: 10 pay | 13510 | 81200 | 100,000 or more |
| Whole life: Full pay | 40530 | 155900 | 100,000 to 283,000 |

*Tax, Insurance and Pension consultant




**• 22 kt. GOLD SETS**

EXCLUSIVELY DESIGNED
With.

- Precious & Semi Precious Stones
- Ear Rings, Rings, Bangles,
- Bracelets, Pendants, etc.
- Both South & North Indian Designs.

**24 kt. GOLD BANGLES,**
**• CHAINS, COINS etc.**
**• PEARLS • CORAL**
**• JADE • GARNET**
**• CRYSTALS etc.**

**• FASHION JEWELRY SETS**
(Gold Plated) In Semi Precious Stones, For All Occasions.

## CORAL & JADE NOVELTY INC.

80-35 159th STREET, JAMAICA N.Y. 11432
CALL SHANTA BHAT • 718-591-5154

# A Message From The Bank Non-Resident Indians Like To Call Their Own....

**Watch Your NRI Deposits In India Grow Fast With Our Highly Competitive Interest Rates!**

EARN:

**Upto 17.92% Per Annum On Your Non-Resident Rupee (NRE) Deposits**
(Yield for a 5-year deposit with reinvestment plan)

**Upto 11.34% Per Annum On Foreign Currency Non-Resident (FCNR) Deposits**
(Yield for a 3-year deposit with reinvestment plan)

Your Deposits Are:

**REPATRIABLE.**
**FREE** of income tax and wealth tax in India.
**FREE** of gift tax for gifts to close relatives.

With our **Personalized Service** we can provide you with details on many more attractive schemes to suit your particular needs. Just contact any of our nearest overseas branches, or one of the 1900 branches in India.

**Current Effective FCNR Rates (in US$)**

| PERIOD | SIMPLE INTEREST | EFFECTIVE ANNUAL YIELD |
|---|---|---|
| 6 Months | 9.50% | 9.50% |
| 1 Year | 9.75% | 9.99% |
| 2 Years | 10.00% | 10.77% |
| 3 Years | 10.00% | 11.34% |

**बैंक ऑफ़ इंडिया** **Bank of India**
(भारत सरकार का उपक्रम) (Government of India Undertaking)

HEAD OFFICE: Express Towers, Nariman Point, Bombay 400021, India
**NEW YORK BRANCH:** 277 Park Avenue, New York, NY 10172 • (212) 753-6100
**SAN FRANCISCO AGENCY:** 555 California Street, Suite #4444, San Francisco, CA 94104 • (415) 956-6326
**WEST INDIES BRANCH:** P.O. Box 694, Grand Cayman, Cayman Islands, West Indies
FOR FDIC INSURED LOCAL DEPOSITS & NON-RESIDENT INDIAN DEPOSITS
PLEASE CALL OUR TOLL-FREE NO: **1-800-232-2828**

# పాపం! సుబ్బారావు!!

ఆర్. వి. రామేశ్వరి
HYDERABAD A.P.

సుబ్బారావు పొడుగ్గా, బక్క పలచగా వుంటాడు. చూసేవాళ్ళకు చాలా సన్నగా కనిపించినా బాగా ఆరోగ్యవంతుడు. ఎప్పుడూ మహా మహా ఆనందంగా వుండేవాడు.

